
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 122 | ది. 12-7-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 122 | Date : 12-7-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## సుప్రీం కోర్ట్ సి.జె. జస్టిస్ గవాయ్ కు ఘన స్వగతం పలికిన సి.ఎస్, డీజీపీ

**హైదరాబాద్, జూలై 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ భూషణ్ రామకృష్ణ గవాయ్ కు నేడు సాయంత్రం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. షంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తో పాటు సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పగిడిగంటం శ్రీ నర్సింహా లకు రాష్ట్ర హై కోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ డా. జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ సి,పై హెుహంతి,ఏ.జి. సుదర్శన్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.

# జనమే బలం

### ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

- బలమైన ఆర్థిక వనరు జనాభానే
- జనాభా నిర్వాహణకు ఉత్తమ పాలసీలు అమలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
- ఖర్చులు పెరగడం, ఆదాయం లేకపోవడం పెరుగుదలకు సమస్య
- నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా.. నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
- భవిష్యత్తులో మానవ వనరులు కొరత రాకుండా ఉండాలంటే.. రాష్ట్రంలో ఫెర్టిలిటి రేట్ పెరగాలి








**అమరావతి,జూలై 11 (వార్తాప్రభ) :** దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి..** సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మన బలం మానవ వనరులు..** 1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. 'ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది' అని ముఖ్యమంత్రి అన్నారు.

**యువశక్తి తగ్గి...వృద్ధులు పెరుగుతున్నారు..** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి' అని సీఎం వివరించారు.

**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు..** పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. 'జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువ మంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవీఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు' అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు.

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

- తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- 94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



**హైదరాబాద్,జూలై 11 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

## మాతృ భాష అమ్మ... రాజ భాష హిందీ పెద్దమ్మ

- వ్యాపారానికీ, పాపులారిటీకీ హిందీ కావాలి... నేర్చుకోవడానికి మాత్రం వద్దా?
- రాజకీయాల కోసం మాత్రం హిందీని వ్యతిరేకిస్తాం
- హిందీ మన ఉనికికి బలం
- హిందీని వ్యతిరేకించడం భవిష్యత్ తరాల అభి వృద్ధిని అడ్డుకోవడమే
- హైదరాబాద్ లో జరిగిన రాజ భాషా విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**హైదరాబాద్, జూలై 11 (వార్తాప్రభ) :** 'మనం మాట్లాడే ప్రతి భాష జీవ భాషే.. రాజ భాష మాత్రం హిందీనే. మనం ఇంట్లో మాట్లాడుకునేందుకు మాతృ భాష ఉంటే, ఇంటి సరిహద్దు దాటితే మాట్లాడుకోవడానికి హిందీ అవసరం అవుతుంది. మనమంతా విడిపోవడానికి దారులు వెతుకొంటుంటే దేశం మొత్తాన్ని ఏకం చేయడానికి హిందీ దారులు వెతుకుతుంది. అలాంటి భాషను స్వాగతిస్తున్నాను. హిందీ మనది.. హిందీని ప్రేమిద్దాం.. హిందీని ముందుకు తీసుకువెళ్దామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మాతృ భాష అమ్మ అయితే రాజ భాష హిందీ పెద్దమ్మ లాంటిదన్నారు. శుక్రవారం హైదరాబాద్, గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో జరిగిన రాజ్య భాషా విభాగం స్వర్ణోత్సవ సమ్మేళనంలో విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ వైస్ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ "దేశ ప్రజలందరికీ రాజ భాష స్వర్ణోత్సవ శుభాకాంక్షలు. మన దేశం రకరకాల సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనం. మనం తాగే నీటి రుచి ప్రతి కిలోమీటర్ కి మారిపోతే, మనం మాట్లాడే భాష మాత్రం ప్రతి అడుగుకీ మారిపోతుంది. ఈశాన్య రాష్ట్రం అయిన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 50కి మించి భాషలు వాడుకలో ఉన్నాయి. వారంతా కామన్ ల్యాంగ్వేజ్ గా మాత్రం హిందీనే వాడతారు. మన దేశాన్ని బ్రిటీష్ వారు పాలిస్తున్న సమయంలో ఐరోపా ఖండం నుంచి ఎన్నో మిషనరీలు తెలుగు రాష్ట్రాలకి వచ్చాయి. తెలుగు భాషా పితామహులు శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు గారి వద్ద ఉత్తరాంధ్ర గిరిజన భాష అయిన సవర నేర్చుకుని ఆ భాషలో వారి ధార్మిక గ్రంథాలు అనువదించారు. మన భాషలు నేర్చుకోవాలన్న ఆసక్తి విదేశీయులకి ఉంటుంది. ఉద్యోగాలు, వ్యాపారాల కోసం ఇతర దేశాలకి వెళ్లినప్పుడు అక్కడ భాషలు నేర్చుకుంటున్నాం. మన దేశానికి చెందిన హిందీ భాష నేర్చుకోవడానికి మాత్రం భయపడుతున్నాం. హిందీ నేర్చుకునేందుకు ఎందుకు దాక్కుంటున్నాం? హిందీని ఎందుకు ద్వేషిస్తున్నాం? హిందీ నేర్చుకోమని ఎవరినీ బలవంతం చేయడం లేదు. హిందీ ఎవరైనా తేలికగా అర్థం చేసుకోగలిగే భాష. ఉద్యోగాల్లో లబ్ధి కోసం, సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అవడం కోసం హిందీని వాడుకుంటాం. హిందీ ద్వారా లాభం ఉన్నప్పుడు దాన్ని ఏ సంకోచం లేకుండా ఉపయోగిస్తున్నాం. అదే హిందీని చిల్లర రాజకీయాల కోసం వ్యతిరేకిస్తున్నాం.



**పర్షియన్, ఉర్దూ భాషల్ని ఆమోదిస్తున్నాం... హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటున్నాం..** నాగరికత ముసుగులో ఆంగ్లం మనది అనుకుంటున్నాం. హిందీని మాత్రం మనది అని అనుకోవడం లేదు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతం అయ్యింది. ఒక పంజాబీ అయిన భగత్ సింగ్ భారతదేశానికి పోరాట స్ఫూర్తి అయ్యారు. రాజస్థాన్ లోని మహా రాణా ప్రతాప్ దేశ సరిహద్దులకు రక్షణ అయ్యారు. డాక్టర్ అబ్దుల్ కలాం గారు మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఎదిగారు. మద్రాస్ ప్రెసిడెన్సీ ద్రావిడ ప్రాంతానికి చెందిన పింగళి వెంకయ్య గారు చేసిన మువ్వన్నెల జెండా భారత దేశానికి తిరంగ అయ్యింది. విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం అన్ని భాషలు, మాండలికాల గోడల్ని ఛేధించుకుంటూ వెళ్లిపోతున్నాం. ఇలాంటి సమయంలో హిందీ వ్యతిరేకత రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుంది. హిందీ నేర్చుకోవడం మన ఉనికి కోల్పోవడం కాదు. మన ఉనికికి మరింత బలాన్ని చేకూర్చడం. మరో భాషని అంగీకరించడం ఓడిపోవడం కాదు.. కలసి ప్రయాణం చేయడం. హిందీ రాజ భాషగా ఉండడం సబ్మిషన్ కాదు యాడిషన్. ఆంగ్ల భాష చేర్చుకుని ఐటీ రంగంలో అభివృద్ధి సాధించాం.


**జనరల్ నోటీస్**

**IN THE COURT OF THE XI th ADDITIONAL DISTRICT JUDGE KRISHNA, AT GUDIVADA**

G.W.O.P NO 28/2025

Kolaventi RAJASEKHAR S/O LAZARUS, Aged 41 years occupation-Supervisor at Sam Acqua, kanumuru Resident of Door no 3-95 Kurmapuram villege pamarrumandal krishna district

------Petitioner

and

Kolaventi sowjanya aliyas Simhadri Sowjanya, W/o Kolavanti Rajasekhar D/o Simhadri Anjaneyulu Aged about 27 years, Occupation - Private Employee, Resident of Vallurupalem village Thotlavallu mandal krishna district

------Respondent

పై నెంబరు పిటీషన్ లో పిటీషనర్ మరియు రెసాండ్‌డెంట్‌కు కోలవెంటి బ్యూల అలియాస్ ఐస్వర్య అను కుమార్తె కలదు. సదరు కుమార్తె మైనర్ అయ్యి వున్నది పై నెంబర్ పిటీషన్లో పిటీషనర్ మైనర్‌ను సందర్శన హక్కులు నిమిత్తం పిటీషనర్, రెస్పాడెంట్‌పై జిడబ్యూఓపిను దాఖలు చేయగా జనరల్ నోటీసు నిమిత్తం ది. 29-07-2025 నాటికి వాయిదా అయ్యివున్నది. కాబట్టి పై నెంబరు జిడబ్యూఓపిలో ఏవ్వరికైనా ఏట్టి అభ్యంతరములు ఉన్నయెడల సదరు వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ, న్యాయ వాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మాణించ బడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

**వాయిదా తేదీ:29-07-2025**

**ఇట్లు**
**పులి కేశవబాబు**
బిఏబిఎల్.,
**పులి నాగ వర్ధన్‌బాబు**
బిఏఎల్ఎల్‌బి., ఎల్ఎల్ఎం.,
అడ్వకేట్స్, పామర్రు.
సెల్ నెం. 9885588730.


## కేసులు సత్వర పరిష్కారానికే లోక్ ఆదాలత్, మీడియేషన్ సెంటర్లు - కృష్ణాజిల్లా జడ్జి జి.గోపి



**మచిలీపట్నం,జూలై 11 (వార్తాప్రభ) :** సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 90 రోజులలో అత్యధిక కేసులు పరిష్కారం కోసం మీడియేషన్ సెంటర్ ద్వారా కృష్ణ జిల్లాలో ఉన్న అన్ని న్యాయస్థానాలలో కేసులు పరిష్కారానికి న్యాయమూర్తులు న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేయాలని కృష్ణా జిల్లా జి. గోపి అన్నారు. శుక్రవారం ఉదయం మచిలీపట్నం బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో జిల్లా జడ్జి శ్రీ జి. గోపి, జిల్లా న్యాయసవాధికారి సంస్థ కార్యదర్శి శ్రీ రామకృష్ణయ్య, ఇతర న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.పోతరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా న్యాయ ప్రక్రియలో కూడా మార్పులు రావాలని, సత్వరమే న్యాయం అందిస్తే కక్షిదారులకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం మరింత పెరుగుతుందని అన్నారు. లోక్ అదాలత్ మీడియేషన్ సెంటర్లో కేసులు పరిష్కరించి కక్షి దారులు శాంతియుత జీవనానికి అందరూ సహకరించాలని అన్నారు. కేసులు పరిష్కారంలో న్యాయవాదులు పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులు పరిష్కారం చేయకపోతే అవి పక్కదోవ పట్టే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేసులు పరిష్కారం చేయడంలో జిల్లా వ్యాప్తంగా 64 మంది ట్రైనింగ్ పొందిన న్యాయవాదులను సోషల్ వర్కర్లను మీడియేటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు 90 రోజులు స్పెషల్ డ్రైవ్ గా జిల్లాలో ఉన్న అన్ని బార్ అసోసియేషన్లో కేసులు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ రామకృష్ణయ్య మాట్లాడుతూ న్యాయవాదులు న్యాయమూర్తులు పరస్పర సహకారంతో కక్ష దారులకు సత్వర న్యాయం అందించినప్పుడు న్యాయశాఖ గౌరవ ప్రతిష్టలు మరింత పెరుగుతాయని, కక్షిదారులు కేసులు పరిష్కారం కోసం ముందుకు వస్తారని అన్నారు. శిక్షణ పొందిన మీడియేటర్లతో ఉభయ పార్టీలను శాంతియుతంగా పరిష్కరించి అప్పీల్ లేనివిధంగా తీర్పులు ఇవ్వడం జరుగుతుందని న్యాయవ్యవస్థలో రాబోయే రోజులలో మీడియేషన్ కు అత్యంత ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు. పాత కేసులు పరిష్కరిస్తే కొత్త కేసులు వస్తాయని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ డి.పోతురాజు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బిల్డింగు శిథిల అవస్థలో ఉందని దానికి కావాల్సిన ఎస్టిమేషన్ 20 లక్షల రూపాయలతో రిపేర్లు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. జాతి కోసం మీడియేషన్ 90 రోజుల్లో కేసులు పరిష్కారం కోసం చేస్తున్న స్పెషల్ డ్రైవ్ లో న్యాయవాదులు అందరూ సహకరిస్తారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటివ్ లంకే వెంకటేశ్వరరావు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, వడ్డీ జితేంద్ర తుంగల హరిబాబు కార్యదర్శి సాయన సుధాకర్ రావు ఇతర సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. లోకాదాలతో కేసులు పరిష్కారం చేసే సమయంలో న్యాయవాదులు తో సంబంధం లేకుండా పోలీసులు కక్షి దారులతో రాజి పత్రాలు పై సంతకాలు చేయిస్తున్నారని, దానివల్ల న్యాయవాద వృత్తికి అన్యాయం జరుగుతుందని న్యాయవాది మహమ్మద్ మస్తాన్ జిల్లా జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, కృష్ణా జిల్లా పర్మనెంట్ లోకదాల చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత ప్లాస్టిక్ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం - జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

**విజయవాడ,జూలై 11 (వార్తాప్రభ) :** మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కాలుష్య రహిత ప్లాస్టిక్ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు . నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్ లో "సౌత్ ఇండియా ప్లాస్టిక్, ప్యాకేజింగ్, ప్రింటింగ్ ఎక్స్పో" ను రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ప్లాస్టిక్ ఉత్పత్తుల నిర్మూలనకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూమికి, పర్యావరణానికి హానికరం కాని ఉత్పత్తులను వినియోగించేలా ప్రచార కార్యక్రమాల సైతం నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ యుగంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలక అంశంగా మారిందన్నారు. నేడు మనం వాడుతున్న అనేక ఉత్పత్తులు ప్రకృతిని దెబ్బతీసే విధంగా తయారవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు మనం పర్యావరణానికి మేలు చేసే ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పునర్వినియోగ, బయోడిగ్రేడబుల్ మరియు హానికారక రసాయనాలు లేని ఉత్పత్తులను ప్రోత్సహించడం వల్ల మట్టి, నీరు, గాలి కాలుష్యం తగ్గుతుందన్నారు. ఉదాహరణకు ప్లాస్టిక్ సంచీలకు బదులుగా జ్యూట్ బ్యాగులు, నైలాన్ బ్రష్‌లకు బదులుగా బ్యాంబు బ్రష్‌లు, రసాయన సబ్బుల స్థానంలో హెర్బల్ ఉత్పత్తులు వాడడం వల్ల మన ఆరోగ్యానికి, ప్రకృతికీ మేలు జరుగుతుందన్నారు. ఇటువంటి ఎక్స్పోల వల్ల ప్రజలలో అవగాహన మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. పర్యావరణ హిత ఉత్పత్తులను తయారు చేసేందుకు అవసరమైన యంత్ర పరికరాలతో కూడిన 80 స్టాల్స్ నగరంలో ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. నగరం చుట్టుపక్కల ఉన్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఈ ఎక్స్ పో ను సందర్శించి పర్యావరణహిత ఉత్పత్తులను తయారు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. పర్యావరణహిత ఉత్పత్తులకు ఆర్థిక సంస్థలు కూడా వేగంగా రుణాలు ఇస్తాయన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా బయోడిగ్రేడబుల్ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. "ప్రకృతికి మేలు చేయడం అంటే మన జీవితానికి విలువ చేకూర్చడం" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని మనం ఎంచుకునే ప్రతి ఉత్పత్తిలో పర్యావరణ అనుకూలతను గుర్తించి, ప్రకృతిని పరిరక్షించేందుకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మొక్కజొన్న, అరటి చెట్టు పీచు, కొబ్బరి బొండం ద్వారా లభించే పీచును సైతం పర్యావరణహిత ఉత్పత్తులకు అనుకూలంగా మార్చగలిగే యంత్ర పరికరాలు మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలోనే తయారు చేసేలా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, వ్యాపారవేత్త కాకాని తరుణ్, హెటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. వి. స్వామి సహా పలువురు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.



# కట్టుబడిపాలెం ఫ్రైడే డ్రై డే





**జి.కొండూరు,జూలై 11 (వార్తాప్రభ) :** ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో జిల్లా మలేరియా అధికారి మోతి బాబు పర్యటించారు.గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించారు.ముఖ్యంగా గ్రామంలో డ్రైనేజీలలో చెత్తను, మురుగు ను తొలగించి బ్లీచింగ్ వెదజలించారు.రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఇంటి నుంచి తడి చెత్త -పొడి చెత్తను పారిశుధ్య కార్మికులు సేకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జి.కొండూరు ప్రాథమిక వైద్యాధికారి ప్రసన్న రాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐ.రామచంద్రరావు, ఏఎన్ ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పశుగ్రాస వారోత్సవాలు



**తిరువూరు,జూలై 11 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం వావిలాల పశువైద్యాశాల పరిధిలో గల మల్లేల గ్రామం లో పశుగ్రాస వారోత్సవాలు లో భాగంగా పాడి రైతులకు అదిక పాల దిగుబడి ఇచ్చే మేలురకమైన Co-4, సూపర్ నేపియర్ మరియు గిన్ని గడ్డి వంటి బహువార్షిక పశుగ్రాసాల యొక్క ప్రాముఖ్యత గురించి పశువైద్యులు డాక్టర్ అభిలాష్ రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం లో యం. గోపాలకృష్ణ, వి. యల్. ఓ గోపాలమిత్ర రామారావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గాదేపూడిలో ప్రపంచ జనాభా దినోత్సవం



**పెడన,జూలై 11 (వార్తాప్రభ) :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలం కౌతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కేంద్రం పరిధి లోని గాదేపూడి లో 104 వైద్యసేవల సందర్భంగా శుక్రవారం నాడు గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం జూలై 11 న జరుపుకునే వార్షిక కార్యక్రమం ఇది ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమాన్ని 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం పాలక మండలి స్థాపించింది. ఇది జూలై 11, 1987న జరిగిన సమావేశంలో ప్రపంచ జనాభా ఐదు వందల కోట్లకు చేరుకోవడంతో ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కుటుంబ నియంత్రణ లింగ సమానత్వం పేదరికం తల్లి ఆరోగ్యం మరియు మానవ హక్కులు వంటి వివిధ జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ ప్రపంచ జనాభా దినోత్సవం ప్రారంభమైందని తెలిపారు. చిన్న వయసులో వివాహాలు అరికట్టడం బిడ్డకు బిడ్డకు ఎడం ఉండేలా జాగ్రత్తలు కృత్రిమ కుటుంబ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రావ్య, మాధవి ఎం పి హెచ్ ఈ ఓ ప్రకాష్ హెచ్ ఎస్ ఉమ హెచ్ వి భాగ్యలక్ష్మి, ఏ ఎన్ ఎం ప్రభావతి ఎం ఎల్ హెచ్ పి మేఘన104 పైలెట్ ప్రకాష్ ఆశా వర్కర్లు పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలి

### -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**చల్లపల్లి/అవనిగడ్డ,జూలై 11 (వార్తాప్రభ) :** విద్యార్థులు సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఇంటర్ విద్యార్థులు ప్రతిభతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సిఐ కే.ఈశ్వరరావు, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొవ్వ మండలంలో పంచాయతీ కార్యదర్శులకు నిలిచిన జీతాలు

**పెడన,జూలై 11 (వార్తాప్రభ) :** మొవ్వ మండలంలో పంచాయతీ కార్యదర్శులు జూనియర్ అసిస్టెంట్లు అటెండర్లకు జీతాలు నిలిచాయి. సర్వే పి 4 లక్ష్యాలు చేరుకోనందున జీతాలు నిలిపివేసినట్లుగా సమాచారం. ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలబిల్లులు పెట్టవలసి ఉంటుంది. అయితే గడువు దాటినప్పటికీ మండల పరిషత్ అధికారులు ఈ పని చేయలేదని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. మొవ్వ మండల ఎంపీడీవోను వార్తాప్రభ ప్రతినిధి వివరణ కోరగా సాంకేతిక సమస్య వల్ల సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఈనెల 20 తేదీ లోపు సమస్యను పరిష్కరిస్తానని అన్నారు అధికారులు తక్షణమే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కార్యదర్శులు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకం కింద మండలంలో రూ.19 లక్షలు ఖర్చు చేశాం

- కొన్ని గ్రామాల్లో డివియేషన్స్ బాగా జరిగింది. ● రూ.14 లక్షలకు ఇంకా ఎంక్వైరీ జరగాల్సి ఉంది. ● రికవరీ, ఫైన్స్ కలిపి రూ. 6 లక్షల వరకు విధించాము ● కొన్ని గ్రామాలలో చేసిన పనులపై ఎంక్వైరీ చేయాల్సి ఉంది ● ఎఫ్ఏ, టి ఏ లు ఏపిఓ,ఎంపీడీవో ల పర్యవేక్షణ తక్కువగా ఉంది ● రానున్న రోజుల్లో మరింత బాధ్యతాయుతంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తాం ● మండలంలో 180 ఎకరాలలో హార్టికల్చర్ పంటలు సాగు చేసేందుకు ప్రతిపాదించాం ● -సామాజిక తనిఖీ ప్రజావేదికలో వివరించిన డ్వామా పిడి రాము

**జి.కొండూరు,జూలై 11 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలో 1330 పనులకు గాను రూ.14 కోట్ల 15 లక్షలు ఖర్చు చేయడం జరిగిందనీ, వీటితోపాటు మెటీరియల్ కాంపోనెంట్స్ కింద పక్కా డ్రైన్స్, సిసి రోడ్లు, హార్టికల్చర్, క్యాటిల్ షెడ్లు వంటి వాటికోసం మరో రూ. 4కోట్ల 73లక్షల, 87 వేలు ఖర్చు ఖర్చు చేయడం జరిగిందని డ్వామా పిడి రాము వెల్లడించారు. ఈ నెల 10 వ తేదీ గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడివో బి.వి. రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం ముగిసిన అనంతరం విలేకరులతో పిడి రాము మాట్లాడు తూ జి.కొండూరు మండల వ్యాప్తంగా ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 మధ్యకాలం లో సుమారు 19 కోట్ల రూపాయల పనులు జరిగాయన్నారు.అయితే కొన్ని గ్రామాలలో కొన్ని గ్రామాల్లో డివియేషన్స్ బాగా జరిగాయని తెలిపారు.కట్టుబడిపాలెం, వెలగలేరు గ్రామాలలో కూలీల మాస్టర్ల విషయంలో ఆయా గ్రామాలలో ఒకే వ్యక్తి సంతకాలు, వేలిముద్రలు వేసి ఫోర్జరీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.వే సీకర్స్ కు డబ్బులు



అందాయా లేదా అనేది కూడా పరిశీలిస్తున్నామని అన్నారు.ఆయా గ్రామాలలో ఎఫ్ఏ లకు పది శాతం ఫైన్ విధిస్తున్నామని కూడా తెలియజేశారు.మండలంలోని దుగ్గిరాలపాడు, గంగినేనిపాలెం, జి.కొండూరు,వెంకటాపురం, ఆత్కూరు గ్రామాలలో మస్టర్లు మిస్టేక్ చాలా ఎక్కువగానే ఉందన్నారు.ఎఫ్ఏ లకు రూ. 25 వేలు వరకు ఫైన్ వేయడం జరిగిందన్నారు. కొలతలు విషయంలో కాలవలు ఇతరాత్రపనుల్లో వెడల్పు కొలతల్లో తేడాలు కనిపిస్తున్నాయన్నారు. చెవుటూరు గ్రామంలో 22 కాలువలకు సంబంధించి జరిగిన పనులు కనిపించడం లేదని, అలాగే చిన నందిగామ గ్రామంలో ఇంకా ఐదు వర్కులు పరిశీలించాల్సి ఉందన్నారు.రికవరీ లు,ఫైన్స్ కలిపి మొత్తం రూ. 6 లక్షల ఉన్నాయని స్పష్టంచేశారు. ఉపాధి హామీ పథకం పనులపై ఎఫ్ఏ, టి ఏ లు ఏపిఓ,ఎంపీడీవో పర్యవేక్షణ తక్కువగా ఉందన్నారు.

**మండలంలో 150 ఎకరాల్లో హార్టికల్చర్ పండ్లపై దృష్టి సారించాం-ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్**

మండల వ్యాప్తంగా రానున్న రోజుల్లో 150 ఎకరాల్లో ఆర్టికల్చర్ పనులు చేపట్టనున్నట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ తెలిపారు. ఇప్పటికే 50 ఎకరాల్లో ప్లాంటేషన్ మొదలు పెట్టామని,మరో 130 ఎకరాల్లో హార్టికల్చర్ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. 37 ఎకరాల్లో మునగ సాగవుతున్నట్లు తెలిపారు. హార్టికల్చర్ కింద మునగ,నిమ్మ, మల్లె,డ్రాగన్ వంటి తోటలకు మంచి డిమాండ్ ఉందన్నారు. సీలింగ్ భూముల రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగించు కోవచ్చు అన్నారు. ఈ ప్రాంతంలో కోతులు బెడద ఎక్కువగా ఉండటంవల్ల ఈ ఆర్టికల్చర్ పంటలు వేసేందుకు రైతులు ఆసక్తి చూపటం లేదన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసిన చోటే విద్యారంగ వికాసం




**కాకినాడ,జూలై 11 (వార్తాప్రభ) :** పిల్లల భవిష్యత్తును సౌందర్యవంతం చేయడమే లక్ష్యంగా, జగన్నాధపురం ఎం.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ హై స్కూల్ ప్రాంగణంలో తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం గర్వంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు పిల్లల విద్య మన అందరి కల అంటూ, కూటమి ప్రభుత్వం విద్యకు అగ్ర ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని సౌకర్యాలను విద్యార్థులకు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని, ఎం.ఎస్.ఎన్ చారిటీస్ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం విద్యార్థి పురోగతిలో తల్లిదండ్రుల పాత్ర అమూల్యం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి ముందుకు సాగితేనే విద్యార్థులకు పూర్తి వికాసం సాధ్యమవుతుందన్నారు.విశిష్ట అతిథి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి. మురళీ కృష్ణ పిల్లలలో మంచి గుణాలు, క్రమశిక్షణ పునాది అని తల్లిదండ్రులకు గుర్తు చేశారు. పిల్లల లక్ష్య సాధనకు కుటుంబం, పాఠశాల సానుకూల వాతావరణం ఎంత ముఖ్యం అనేది వివరించారు. మండల విద్యాశాఖాధికారి సి.హెచ్.రవి ఈ ఆత్మీయ సమ్మేళనం తల్లిదండ్రులు %-% ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచుతుందిన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జి. సాయినంద కుమార్ తమ ప్రేరణాత్మక మాటలతో సమావేశానికి మరింత బలాన్నిచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్కలు కార్యక్రమంలో విద్యార్థులకు వారి తల్లులకు ఎమ్మెల్యే మొక్కలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ కె.లావణ్య, పాఠశాల పూర్వ విద్యార్థులు పి.సత్యనందం, పి. విజయకుమార్, జి.పూర్ణచంద్ర శేఖర్, ఎం.దుర్గ ప్రసాద్,వరద దొరబాబు,రాంజీ రాంబాబు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జనాభా పెరుగుదల భూ వ్యవస్థపై ప్రభావం

### -ఆదిత్యలో ప్రపంచ జనాభా దినోత్సవం



**కాకినాడ,జూలై 11 (వార్తాప్రభ) :** జనాభా పెరుగుదల భూ వ్యవస్థపై ప్రభావం చూపుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూలై 11వ తేదీ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వ్యాసరచన, పోస్టరు ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ అండ్ పిజి కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి యి వి ఎల్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ డైనమిక్స్,సామాజిక ఆర్థిక స్వరూపాన్ని రూపొందించడంలో జనాభా పెరుగుదల కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. వేగవంతమైన జనాభా పెరుగుదల వనరులను దెబ్బతీస్తుందని అధిక జనాభా పేదరికాన్ని పెంచుతుంది, పర్యావరణ క్షీణతను పెంచుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె కరుణ మాట్లాడుతూ ఇటీవల ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం నేటికి ప్రస్తుత జనాభా 8.23 మిలియన్లు అని మానవ జనాభా పెరుగుదల భూమి వ్యవస్థ పై వివిధ మార్గాల్లో ప్రభావం చూపుతుందని అన్నారు. చైనా, భారతదేశ అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా ఇప్పటికీ చెప్పుకుంటాము.ఈ సందర్భంగా అధిక జనాభా వలన కలిగే నష్టాలు,పరిణామాలు గురించి తెలియపరిచే విధంగా తమ విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మాణిక రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ 1987 జూలై 11న ఐదు బిలియన్లకు చేరుకున్న రోజును ఫైవ్ బిలియన్ డే గా గుర్తించారు. ఈ సంఘటన గురించి స్ఫూర్తి పొంది ప్రపంచ బ్యాంకులో సీనియర్ డెమోగ్రాఫర్ అయినా డాక్టర్ కేసి జకేరియా ఈ సందర్భంగా గుర్తించాలని ప్రతిపాదించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి,ఫిజికల్ డైరెక్టర్ ఎన్ సత్యవతి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరువూరు సబ్ రిజిస్ట్రార్ బాణావతు జగన్ సస్పెన్షన్

- అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్ ● అన్యాయాన్ని ప్రశ్నించిన బాధితుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసి అజ్ఞాతంలోకి సబ్ రిజిస్ట్రార్




**తిరువూరు,జూలై 11 (వార్తాప్రభ) :** అక్రమ రిజిస్ట్రేషన్ లకు తెర తీసిన తిరువూరు సబ్ రిజిస్ట్రార్ జగన్ సస్పెన్షన్ దస్తావేజు లేఖరులు, దళారులతో గుండెల్లో దద పుట్టిస్తోంది. ఆయన అండతో పెట్రేగిపోయి లేని భూములకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు సృష్టించి లక్షలు దండుకున్న తిరువూరు లోని ఇద్దరు దళారులపైన, దస్తావేజు లేఖరులపైన విజిలెన్స్ కన్ను పడింది. అతికొద్ది కాలంలో ఇబ్బడి ముబ్బడిగా ఆ దళారులు ఎలా పెద్ద మొత్తంలో వెనకేసుకున్నారనే విషయమై తిరువూరు లో విచారణకు అధికారులు సిధ్ధమయ్యారు.

**సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్ కు కారణాలివే...** అమరావతి రాజధాని ప్రాంతం లోని వడ్డమానులో పూలింగ్ లో ఉన్న వ్యవసాయ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసినం దుకు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు సబ్ రిజిస్ట్రార్ బాణావతు జగన్మోహ రావును విజయ వాడ డీఐజీ రవీంద్రనాథ్ సస్పెండ్ చేశారు. ఆయన స్థానంలో విజయవాడ గాంధీన గర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ డి శ్రీనివాసరావును ఇన్చార్జి గా నియమించారు. మూడు రోజుల కిందటే ఈ ఘటన జరిగినా రిజిస్ట్రేషన్శాఖ ఉన్నతాధికారులు అత్యంత రహస్యంగా ఉంచారు. ప్రాథమి క సమాచారం మేరకు గుంటూరు జిల్లా మేయర్ కోవెలమూడి నానికి చెందిన తుళ్లూరులోని 4 ఎకరాల వ్యవ సాయ భూమిని శివశంకరరెడ్డి అనే వ్యక్తి మరో వ్యక్తికి రిజిస్ట్రే షన్ చేయించినట్టుగా తెలిసిం ది. సబ్ రిజిస్ట్రార్ బాణావతు జగన్మోహన రావు ఆ ప్రైవేటు వ్యక్తికి సహకరించారని తన దృష్టికి రావటంతో గుంటూరు మేయర్ ఈఅంశాన్ని ప్రభుత్వం దృష్టికి, రిజిస్ట్రేషన్ శాఖ ఉన్న తాధికారుల దృష్టికి తీసుకువ చ్చారు. దీనిపై ఐజీ కార్యాల యం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విజయవాడ డీఐజీ విచారణ జరిపారు. ప్రాథమిక విచారణలో అక్రమ రిజిస్ట్రేష న్ గా తేలటంతో బాణావతు జగన్మోహనరావును సస్పెండ్ చేయటం జరిగింది. బాణావతు జగన్మోహనరావు ఇంతకు ముందు మైలవరం సబ్ రిజిస్ట్రార్ గా పని చేశారు. 9 నెలల కిందట ఆయన తిరువూరుకు సబ్ రిజిస్ట్రార్ వచ్చారు. శివశంకరరెడ్డి అనే వ్యక్తి ఫ్యామి లీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్ఎంసీ), డెత్ సర్టిఫికెట్లను చూపి ఆ భూమి తమదేనని పార్టీష న్ చేయించుకున్నట్టు తెలుస్తోంది. సబ్ రిజిస్ట్రార్ 1బీ రికార్డును పరిశీలిస్తే.. అసలు ఈ భూమి పై వారికి వాస్తవ హక్కులు ఉన్నాయా లేదా అన్నది తెలిసేది. కానీ, ఈ కేసులో బాణావతు జగన్మోహనరావు 1బీని పరిశీ లించలేదు. పార్టీషన్ డీడ్స్ కు సంబంధించి పూర్వార్జితాలకు 1బీ పరిశీలన అవసరం లేదన్న నిబంధన ఉంది. ఈ నిబంధనను ఆధా రంగా చేసుకుని సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేసినట్టుగా తెలుస్తోంది. ఈరిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే గుంటూరు మేయర్ కోవెలమూడి నాని బంధు వులు తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి ఇవి తమ భూములని, అక్రమ రిజిస్ట్రేషన్ ఎలా చేస్తా రని పెద్ద గొడవే చేశారు. దీంతో ఆ రోజున తనను బలవంతం పెట్టి శివశంకరరెడ్డి అనే వ్యక్తి పార్టీషన్ డీడ్ రాయించు కున్నారని తిరువూరు పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసు పెట్టినప్పటి నుంచి సబ్ రిజిస్ట్రార్ బాణావతు జగన్మో హనరావు సెలవులో ఉన్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహా రంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తిరువూరు సబ్ రిజిస్ట్రార్ బాణావతు జగన్మోహనరావును సస్పెండ్ చేశారు. శివశంకరరెడ్డి ఎవరు, ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తి అన్న వాటిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.

# అక్రమ విద్యుత్ వినియోగదారులపై ఏకకాలంలో దాడులు



**తిరువూరు,జూలై 11 (వార్తాప్రభ) :** తిరువూరు డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ మరియు విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ విద్యుత్ వినియోగదారులపై దాడులు విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి విజయ కుమారి మరియు నూజివీడు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో 37 బృందాలుగా ఏర్పడి 2997 గృహ సర్వీసులు 461 వ్యాపార సముదాయ సర్వీసులు తనిఖీ చేశారు వాటిలో298 సర్వీసులకు అదనపులోడు312 కిలోవాట్లకు మొత్తానికి ఆరు లక్షల 24 వేల రూపాయలు జరిమానా విధించారు విజిలెన్స్ విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సౌర్యం చట్టరీత్య నేరం అక్రమంగా విద్యుత్ సౌర్యం చేస్తే క్రిమినల్ కేసులు పెట్టి చట్టరీత్యా తగు చర్యలు ఎవరైనా విద్యుత్ సౌర్యానికి పాల్పడితే 9440812363 - 8331014951 ఈ ఫోన్ నెంబర్ కు సమాచారం అందించండి సమాచారం ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు ఈ దాడుల్లో పాల్గొన్న నూజివీడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ తిరువూరు డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ తిరువూరు టౌన్ ఏ ఈ కృష్ణారెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# నేడు ముద్రగడ నివాసంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశం

### -హాజరుకానున్న బొత్స, దాడి శెట్టి రాజా



**కిర్లంపూడి,జూలై 11 (వార్తాప్రభ) :** కిర్లంపూడి ముద్రగడ నివాసం వద్ద శనివారం మధ్యాహ్నం 3 గంటలకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజనల్ కో-ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ,జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా విచ్చేస్తారని ఆయన తెలిపారు.కావున ఈ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముద్రగడ గిరిబాబు కోరారు.

# సమ్మె బాట పడతాం..




**తిరువూరు,జూలై 11 (వార్తాప్రభ) :** తిరువూరు రేపు సాయంత్రం లోపు ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే.జులై 12 అర్ధరాత్రి నుంచి పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె బాట. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని. గత నెల ఆరో తేదీ నుండి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు అర్ధ నగ్న ధర్నా చేయడం జరిగింది అనంతరం మున్సిపల్ కమిషనర్ మనోజ్ మేడం గారికి రేపు అర్ధరాత్రి నుండి సమ్మెకు వెళు తున్నామని తెలియజేస్తూ( గత నెల జూన్ 10వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చామని) వినతిపత్రం అందజేయడం జరిగింది.సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ ఉపాధ్యక్షులు బలగాని వెంకటేశ్వరరావు మాట్లాడు తూ... ఇంజనీరింగ్ కార్మికులకి కనీస వేతనం 26,000 ఇవ్వాలని. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని. ఇంజనీరింగ్ కర్మలకు జీవో నెంబర్ 36ను తక్షణమే అమలు చేయాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు షేక్ బాజీ, కార్యదర్శి కందుల శ్రీను ఉపాధ్యక్షులు వాసు కోశాధికారి రఫీ గౌరవ సలహాదారుడు మోహన్ రావు మరియు కార్మికులు పాల్గొన్నారు..

# మట్టిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామా... దాన్నుంచి బంగారం తీస్తున్నామా??

- బుసక రవాణా పై పత్రికల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో కొనకళ్ల సంచలన వ్యాఖ్యలు!!



**పెడన,జూలై 11 (వార్తాప్రభ) :** మట్టి తోలకాలపై ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు సంచలన వ్యాఖ్యలు చేసారు. బుసక తరలింపుపై విలేకరులు రాస్తున్న వార్తలపై ఆయన సుతి మెత్తంగా స్పందించారు.వలందపాలెం జి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం నాడు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వర్క్ షాప్ జరిగింది. ఈసందర్భంగా అయన కలెక్టర్ డి కె బాలాజీ సమక్షంలో మాట్లాడారు. మెరక నుంచి మట్టి తీసి పల్లాలకు తరలించడం తప్పా అని అయన పాత్రికేయులను ప్రశ్నించారు. రైతుల బాధలను అర్ధం చేసుకోండి అంటూ ఆయన అన్నారు. రైతుల కోణం నుంచి ఆలోచిస్తే కొనకళ్ళ నారాయణరావు ఆవేదనను ఎవరైనా సరే అర్ధం చేసుకోవాల్సిందే. కానీ మట్టిని వ్యాపారంగా చేసుకుని లక్షలు గడించే వారి గురించి కూడా అయన మాట్లాడితే బావుండేది కదా అని సభలోనే వున్న పాత్రికేయులు గుస గుస లాడు కోవడం కొనకళ్లకు వినిపించిందో లేదో....?

# కర్ణాటక తరహాలో మా ప్రభుత్వంలో పవర్ షేరింగ్ లేదు: భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జూలై 11 (వార్తాప్రభ) :** కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. 'భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది.

# బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి చంద్రా రెడ్డి 34 వ వర్ధంతి

**నివాళులర్పించిన కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి**





**కుత్బుల్లాపూర్ జూలై 11 (వార్తాప్రభ)** : బీజేపీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి చంద్రారెడ్డి 34 వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి శుక్రవారం అయోధ్య నగర్ బస్తీ వాసులు, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డా.ఎస్.మల్లారెడ్డి, శేఖర్ యాదవ్,ఎం.ఎస్.వాసు,డివిజన్ అధ్యక్షులు రాజు,కట్ట కుమార్,రాజేష్,కేశవ్ యాదవ్,సంజీవ్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,చిత్తారి,ప్రభాకర్ రెడ్డి,చక్రి,యేసు,సిద్ధిరామ్ రెడ్డి,సురేష్ రెడ్డి, జాకీ, అంజయ్య, వీరేశం, సింహాద్రి, వనజ, లక్ష్మి, కృష్ణ రెడ్డి, రమేష్, కోటేశ్వర్ రావు,వెంకటేష్,శ్రీను ముదిరాజ్,నందు గౌడ్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,నాగ శ్రీనివాస్ రెడ్డి,మహేష్ గౌడ్,సుధీర్ రెడ్డి,నాగదీప్ గౌడ్, సురేష్,అర్జున్ ముదిరాజ్,ప్రసాద్ శర్మ, పాపయ్య,మహేష్,వర్మ,శ్రవణ్, ఈశ్వర్,శ్యామ్, శివ, హేమంత్, వరుణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అగ్రనేత మిట్టపల్లి వెంకటేశ్ ని కలిసిన దోర అరుణ్



**కుత్బుల్లాపూర్ జూలై 11 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర అరుణ్ ఇటీవల తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దర్శనం అనంతరం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేశ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దోర అరుణ్ తిరుమల నుండి తీసుకువచ్చిన పవిత్ర తీర్థప్రసాదాన్ని, స్వామివారి పటమును మిట్టపల్లి వెంకటేశ్ కి అందజేశారు. అనంతరం దోర అరుణ్ మాట్లాడుతూ…ఈ కలయిక ఆధ్యాత్మికత, సామాజిక బాధ్యత కలయికగా భావించదగినదని. భవిష్యత్తులో ప్రజా సంక్షేమం కోసం యువత ముందుకు రావాలన్న ఆకాంక్షను ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు.

# శిష్య, ప్రశిష్యుల చే "పద్మ కళ్యాణ్" కు గురు సత్కారం





**శేరిలింగంపల్లి,జులై 11 (వార్తాప్రభ)**:మాదాపూర్ శిల్పారామం లో మూడు రోజుల గురు పౌర్ణిమ ఉత్సవాల సందర్భంగా శనివారం గాయత్రీ స్కూల్ అఫ్ కూచిపూడి డాన్స్,సంచలన స్కూల్ అఫ్ డాన్స్ మరియు సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ శిష్య ప్రశిష్యులు ప్రముఖ నాట్య గురువులు పద్మకళ్యాణ్ కి ఆచార్య అభివందనం కార్యక్రమాన్ని సమర్పించారు.శృంగార లహరి కీర్తన,మధుర మధుర,బాల కనకమయి,గణేశా పంచరత్న,దశావతరం,అష్టపది,మూషిక వాహన,వినరో భాగ్యము,మండూక శాబ్దం,హిందోళ తిల్లాన అంశాలను డాక్టర్ జ్యోతి శేఖర్,డాక్టర్ కిరణ్మయి బోనాల,సంచలన,సమ్మోహన,మైథిలి,లహరి,ఉమామహేశ్వరి,రశ్మిత, జానకి,తన్మయి,గాయత్రీ,వైష్ణవి,హేమలత,లక్ష్మి ప్రియా మొదలైన శిష్య ప్రశిష్యులు పద్మకళ్యాణ్ కి గురు సత్కారం చేసారు.

# రక్తదానంతో అభిమానం చాటిన రంజిత్ కుమార్ !!

- కాషాయం పార్టీ ఆధ్వర్యంలో బండి జన్మదిన వేడుకలు
- ఉద్యమాల గడ్డ పోరాటాల బిడ్డ బండి సంజయ్
- క్రమశిక్షణ, సమాజసేవకు మారుపేరు బిజెపి
- బిజెపి తిలక్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి రంజిత్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 11 (వార్తాప్రభ ప్రతినిధి)**రక్తదానంతో అభిమానం చాటుకున్నారు బిజెపి పార్టీ తిలక్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి రంజిత్ కుమార్ కుమార్. ఈ మేరకు శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకుని బిజెపి సీనియర్ నాయకులు కోమల్ల మహేష్ ఆధ్వర్యంలో రమేష్ నగర్ కేంద్రంలో చేపట్టిన రక్తదాన శిబిరంకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 41వ (32వ) డివిజన్ బిజెపి అధ్యక్షులు బొడ్డుపల్లి రంజిత్ కుమార్ తాను రక్తదానం చేయడమే కాకుండా తన అభిమానులతో సైతం రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి రంజిత్ కుమార్ మాట్లాడుతూ……ఉద్యమాల గడ్డ కరీంనగర్ పోరాట బిడ్డ బండి సంజయ్ అని ప్రశంసించారు. బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరులా నిలుస్తారని అన్నారు. సమాజ సేవలో సైతం ముందు వరుసలో నిలుస్తారని అన్నారు. ఉద్యమాల గడ్డ కరీంనగర్ అడ్డాలో మాస్ లీడరుగా పేరుగాంచిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం అంతటా, మరి ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం శుభసూచకమని, ఎంతోమంది రాజకీయ నాయకులకు మార్గదర్శకమని కొనియాడారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మక నిర్ణయం!!

- స్థానిక సంస్థల ఎన్నికల్లోనే అమలు విప్లవాత్మక అడుగు
- రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో సామాజిక విప్లవం
- బీసీ రిజర్వేషన్ అమలుకు కృషి చేసిన సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు
- రానున్న ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నాయకులు గట్ల రమేష్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 11 (వార్తాప్రభ ప్రతినిధి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మక నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నాయకులు గట్ల రమేష్ అభివర్ణించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, రామగుండం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గట్ల రమేష్ మీడియాతో మాట్లాడుతూ……కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని మరోసారి తేట తెల్లమయింది అని అన్నారు. ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని, 42 శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగు అని తెలిపారు. 2018 చట్టాన్ని సవరించి బిసి రిజర్వేషన్ల అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం ఒక గొప్ప సంస్కరణ అని కొనియాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సామాజిక విప్లవానికి నాంది అని ప్రశంసించారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్గానికి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సమాజం, ప్రధానంగా బిసిలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి' అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నేత గట్ల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, ఎల్లయ్య, బాల రాజ్, సన్నీ భాయ్, బొంతల రాజేష్, స్వామి, ప్రకాష్, ముస్తఫా, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గడ్డపై "ది 100" మూవీ రిలీజ్!!

- బాణసంచా కాల్చి కేక్ కట్ చేసిన ఫ్యాన్స్
- సాగర్ నటన, యాక్షన్ సీన్స్ సినిమా హైలైట్స్
- కమర్షియల్ మూవీ 100 రోజులు పక్కా ఆడుతుంది
- 50 కోట్లకు పైగా వసూలు చేస్తుంది
- పి.ఓ.పి.ఏ. రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 11 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి గడ్డపై శుక్రవారం "ది 100" మూవీ రిలీజ్ అయినది. ది 100 మూవీలో ప్రధాన తారాగానం, హీరో పాత్ర పోషించిన సింగరేణి, పద్మశాలి ముద్దుబిడ్డ సాగర్ అభిమానులు, కుటుంబ సభ్యులు, సంఘ నాయకులు సినిమా రిలీజ్ సందర్భంగా గోదావరిఖనిలోని న్యూ అశోక థియేటర్ ప్రాంగణంలో బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి చిత్ర ప్రారంభానికి ఘనస్వాగతం పలికారు. వేడుకలలో పాల్గొన్న పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్( పి.ఓ.పి.ఏ. ) రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి దినేష్ మీడియాతో మాట్లాడారు. సినీ నటులు సాగర్ నటన, యాక్షన్ సీన్స్ సినిమా హైలైట్స్ అని తెలిపారు. చిత్ర యూనిట్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కమర్షియల్ మూవీ 100 రోజులు పక్కా ఆడుతుంది అని 50 కోట్లకు పైగా పక్క వసూలు చేస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో గుండేటి రాజేష్, బండారి రాజమల్లు, బూర్ల దామోదర్, నరసయ్య, రవీందర్, మౌనిక, సతీష్, మాణిక్యం, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవుల మనుగడ

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జులై 11 (వార్తాప్రభ)**:పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి,చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శశిరేఖ తో,యుబీడి అధికారులతో,స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని,చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు.విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవరసిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత,మేనేజర్ యూసుఫ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,యుబీడి సూపెర్వైసోర్ గోపాల్,శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ గోపాల్,ట్రెజరర్ గణేష్,జాయింట్ సెక్రటరీ సురేంద్ర,మెంబర్స్ రామ్ కిషోర్,సురేష్,యూ.ర్.రావు,స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ

# హైదరాబాద్

# బండి సంజయ్ జన్మదినం... ప్రత్యేక పూజలు!!

- గోశాలలో గోవులకు పశుగ్రాసం అందజేత
- బడుగు బలహీన వర్గాల బడా నేత బండి సంజయ్
- సనాతన ధర్మం కోసం పోరాడుతున్న మహానేత
- నియంతృత్వాన్ని నిగ్గదీసే గొంతుక
- బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, మహిళా నేత సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 11 (వార్తాప్రభ ప్రతినిధి)**సెంట్రల్ హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను గౌతమీ నగర్ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, రామగుండం మహిళా నేత కందుల సంధ్యారాణి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం గోశాలలోని గోవులకు పశుగ్రాసం అందించారు. ఈ సందర్భంగా మీరు ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.....బడుగు బలహీన వర్గాల బడా నేత బండి సంజయ్ అని కొనియాడారు. సనాతన ధర్మం కోసం పోరాడుతున్న మహానేత అని ప్రశంసించారు. నియంతృత్వాన్ని నిగ్గదీసే గొంతుక బండి సంజయ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానులు పాల్గొన్నారు.

# ఏడాదిన్నరలో రూ.50వేల కోట్ల పెట్టుబడులు...

***లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా 60వేల మందికి ఉపాధి***
***2024- 25 లో రూ.66వేల కోట్ల ఉత్పత్తులు ఎగుమతి***
***రూ.లక్ష కోట్ల పెట్టుబడితో దీర్ఘకాలిక వ్యూహం***
***రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు***




**హైదరాబాద్ ,జులై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ ను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్" మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని, ఆ క్రమంలోనే కేవలం ఏడాదిన్నరలో రూ.50వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగలిగామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫలితంగా కొత్తగా 60వేల మందికి ఉపాధి లభించిందన్నారు. శుక్రవారం హైటెక్ సిటీ ట్రైడెంట్ హోటల్ లో "ఈటీ ఫార్మా టెక్ ఇన్నోవేటివ్ కాంక్లేవ్" రెండో ఎడిషన్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "2024-25లో రూ.66వేల కోట్ల విలువైన లైఫ్ సైన్సెస్ ఉత్పత్తులను తెలంగాణ ఎగుమతి చేసింది. ప్రపంచానికి కావాల్సిన మూడింట ఒక వంతు వ్యాక్సిన్లను అందిస్తూ హైదరాబాద్ 'వ్యాక్సిన్ రాజధాని'గా ప్రసిద్ధి చెందింది. దేశంలో అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్ నుంచి "మేడ్ ఇన్ తెలంగాణ" స్టెంట్లు, కేథెటర్లు యూఎస్, జపాన్ తో సహా 89 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి" అని ఈ సందర్భంగా వివరించారు. "లైఫ్ సైన్సెస్ లో గ్రామీణ, సెమీ- అర్బన్ ప్రాంతాల్లో 5 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలను కల్పించాలని మా ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం రూ.లక్ష కోట్లతో దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాన్ని అమలు చేయబోతున్నాం. అందరి అభిప్రాయాలను సేకరించి వికారాబాద్, నల్గొండ, మెదక్ లో ఫార్మా విలేజెస్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని చెప్పారు. "లైఫ్ సైన్సెస్ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే 'లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నాం. ఇక్కడ స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సులను జీవ శాస్త్ర దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అందించబోతున్నాం. ఇప్పటికే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా డాక్టర్ రెడ్డీస్, అరబిందో లాంటి సంస్థలతో కలిసి తెలంగాణ యువతకు శిక్షణ ఇస్తున్నాం. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్(సీ4ఐఆర్) భాగస్వామ్యంతో సైన్స్ గ్రాడ్యుయేట్లకు లైఫ్ సైన్సెస్ రంగంలో నిపుణులను తీర్చి దిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. "లైఫ్ సైన్సెస్ రంగంలో 'తెలంగాణ' బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రత్యేకంగా 'తెలంగాణ కాంప్రెహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ'కి శ్రీకారం చుట్టాం. ఇది చివరి దశలో ఉంది. ఈ రంగాన్ని కేవలం పరిశ్రమలు లేదా ఆర్ అండ్ డీ సెంటర్లకే మేం పరిమితం చేయడం లేదు. టెక్నాలజీ మేళవింపుతో ప్రజలకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఇప్పటికే మూడు జిల్లాల్లో నోటి, రొమ్ము , గర్భాశయ క్యాన్సర్ల ను ముందే గుర్తించేందుకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాం. సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, వైద్య కళాశాలలకు విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం" అని వివరించారు.

# ఎడిటోరియల్

## ఎయిరిండియా విమానం ప్రమాదం మానవ తప్పిదమా?

జూన్ 12.. భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి రోజుల్లో, విషాదకర సంఘటనల్లో ఒకటనే సంగతి తెలిసిందే. దానికి కారణం ఎయిరిండియా విమాన ప్రమాదం. అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు కొనసాగుతోంది! ఈ సమయంలో ఓ షాకింగ్ కథనం తెరపైకి వచ్చింది!అవును... ఎయిరిండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు జరుపుతోన్న ఏఏఐబీ.. ఇప్పటికే కేంద్రానికి ప్రాథమిక నివేదికను ఇచ్చిందనే సంగతి తెలిసిందే! ఆ ప్రాథమిక నివేదిక త్వరలో ప్రజల్లోకి రానుందని చెబుతున్నారు. ఈ సమయంలో విమానం కూలిపోవడంలో మానవ తప్పిదం జరిగి ఉంటుందని ఒకరు, టెక్నికల్ సమస్య అని మరొకచోట ఊహాగానాలు ప్రచారం అవుతున్న వేళ అంతర్జాతీయ మీడియా ఓ కథనాన్ని ప్రచురించింది!వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం... పైలట్లు టేకాఫ్ తర్వాత అనుకోకుండా లేదా యాదృచ్ఛికంగా ఇంధనం స్విచ్ లను ఆపివేశారని సూచిస్తుంది! ఆ విమానంలోని రెండు ఇంజిన్లకు ఇంధనం సరఫరా చేసే స్విచ్ లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు పేర్కొంది., దీనివల్ల టేకాఫ్ అయిన కొద్దిసేపటికే థ్రస్ట్ కోల్పోవడం స్పష్టంగా కనిపిస్తుందని అంచనాలు వెలువడుతున్నాయంటూ వారి అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది!ఇదే సమయంలో... సాధారణంగా విమాన ప్రయాణంలో ఫ్యుయల్ స్విచ్ లు ఆన్ లో ఉంటాయని.. వాటిని ఎలా లేదా ఎందుకు ఆపివేశారో అస్పష్టంగా ఉందని రాసుకొచ్చింది! ఈ చర్య ప్రమాదవశాత్తూ జరిగిందా లేదా ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా వాటిని తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించడంలో విఫలమయ్యారా అనేది అస్పష్టంగా ఉందని ఆ పత్రిక తన కథనంలో పేర్కొంది!మరోవైపు... ఎయిరిండియా విమాన ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్ లు ఆఫ్ అయ్యి ఉన్నయంటూ సందేహాలను వ్యక్తంచేస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ ఇలా కథనం ప్రచురించడం.. ఇప్పటికే రకరకాల ప్రచారాలు హల్ చల్ చేస్తున్న వేళ... ఏఏఐబీ కేంద్రానికి సమర్పించిన ప్రాథమిక నివేదిక ఈ రోజు వెలువడే అవకాశాలున్నాయని అంటున్నారు.కాగా... ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు ఆధారంగా ప్రాథమిక నివేదిక రూపొందించిన ఏఏఐబీ.. దాన్ని కేంద్ర పౌర విమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే! అయితే ప్రస్తుతానికి ఈ నివేదికలో ఏ విషయం ఉందనేది మాత్రం అధికారులు బయటపెట్టలేదు. ఈ లోపు రకరకాల ప్రచారాలు తెరపైకి వస్తున్నాయి.ఇదే సమయంలో... ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో.. బ్లాక్ బాక్స్ ల నుండి మంచి డేటాను సేకరించగలిగిందని, విమానయానంపై పార్లమెంటరీ ప్యానెల్ సమావేశంలో దాని అధికారులు ఎంపీలకు ఈ విషయం చెప్పారని వర్గాలు తెలియాని జాతీయ మీడియాలో కథనాలొస్తున్నాయి. అయితే... చర్చలు ప్రైవేట్ గా ఉండటంతో రెండు వర్గాలు వివరాలను వెల్లడించడానికి నిరాకరించాయని అంటున్నారు!దీంతో... ఏది ఏమైనా వీలైనంత తొందరలో 260 మందిని బలితీసుకున్న ఎయిరిండియా అహ్మదాబాద్ ఘోర ఘటనకు సంబంధించిన వాస్తవ కారణాలు తెరపైకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు!

## వర్క్ ఫ్రం హోమ్ అంటూ మోసం

**హైదరాబాద్, జూన్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్క్ ఫ్రం హోం.. ఫోన్లో యాప్ ఓపెన్ చేసి క్లిక్కులు చేస్తే చాలు డబ్బులిచ్చేస్తామని కొన్ని లింకులు వస్తూ ఉంటాయి. వాటిని క్లిక్ చేస్తే జీవితాన్ని అథంపాతాళంలోకి తీసుకెళ్లిపోతారు సైబర్ నేరాళ్లు. హైదరాబాద్ కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో తులసి నగర్లో ఒక మహిళ ఇలాగే మోసపోయి.. కుటుంబసభ్యులకు ఏం చెప్పాలో తెలియక ప్రాణాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్కు చెందిన అనూష అనే మహిళ తన భర్త వెంకన్న బాబుతో కలిసి హైదరాబాద్లోని కెపిహెచ్బి తులసి నగర్లో నివసిస్తోంది. వీరి వివాహం ఐదు సంవత్సరాల క్రితం జరిగింది. వెంకన్నబాబు ఉద్యోగం చేస్తూండగా అనూష ఖాళీగానే ఉంది. వర్క్ ఫ్రం హోం అవకాశం అని ఓ సారి మెసెజ్ రావడంతో క్లిక్ చేసింది. వారు మొదట వెయ్యి రూపాయలు చెల్లించాలని షరతు పెట్టారు. తర్వాత మెల్లగా ఆ రిజిస్ట్రేషన్ అని.. ఈ రిజిస్ట్రేషన్ అని మాటలు చెప్పి దాదాపుగా లక్ష రూపాయలు వసూలు చేసారు. అసలు వర్క్ ఫ్రం జాబ్ ఇవ్వకపోగాఆ లక్ష రూపాయలు కూడా ఇవ్వకుండా మోసం చేశారు. అదే సమయంలో అనూషకు.. ఆన్ లైన్ బెట్టింగుల అలవాటు కూడా ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ బెట్టింగ్ కారణంగా ఆమె ఆర్థిక స్థితి మరింత దిగజారింది. ఇంట్లో ఉన్న బంగారాన్ని కూడా అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయం ఇంట్లో తెలిస్తే కోప్పడతారన్న భయంతో ఏ దారి లేక అనూష ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటన తెలిసిన వెంటనే కెపిహెచ్బి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, అనూష మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు . పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## తప్పకుండా!



మాటల్లో విశ్వాసము
జీవితాల్లో ఆశయము
ఉండాలి తప్పకుండా
కార్యదీక్ష నిరంతరము
పదిమందికి ఆదర్శము
మనసుల్లో ఆహ్లాదము
చూపాలి తప్పకుండా
చేతల్లో దాతృత్వము
హృదయాల్లో సమభావము
అందరికీ సమన్యాయము
చేయాలి తప్పకుండా
సమాజాన శ్రమదానము
శ్రేష్టమైన దైవత్వము
కాసింత మానవత్వము
చాటాలి ఖచ్చితంగా
ఎనలేని సంస్కారము

**గద్వాల సోమన్న,**
9966414580

# ఇంద్రకీలాద్రి అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి సరికొత్త మాస్టర్ ప్లాన్

● సామాన్య భక్తులకు పెద్దపీట వేసేలా ప్రణాళికలు.. ● అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం యొక్క సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ . ● సుజనా చొరవతో మారనున్న ఇంద్రకీలాద్రి రూపురేఖలు ..










**విజయవాడ పశ్చిమ జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దుర్గమ్మ అనుగ్రహంతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) పశ్చిమంలో సంక్షేమాన్ని అందిస్తూనే ఇంద్రకీలాద్రి అభివృద్ధికై తనదైన శైలిలో నడుంబిగించారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. భక్తుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అత్యుత్తమనైపుణ్యం కలిగిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ వారిచే బృహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు, ఇంద్రకీలాద్రి పై ఘాట్ రోడ్డు అభివృద్ధి ,వాహనాల పార్కింగ్,ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్, విశ్రాంతి భవనాలను నిర్మించి ఆలయంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ పచ్చదనాన్ని ప్రోత్సహిస్తూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. రాబోయే 50 ఏళ్ళను అంచనా వేస్తూ నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరిస్తూ తన బృందంతో మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని ఇంద్రకీలాద్రి అభివృద్ధికై సుజనా అహర్నిశలు శ్రమిస్తున్నారు. దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని)దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు సంబంధిత అధికారులతో కలిసి మాస్టర్ ప్లాన్ అమలుకై సమీక్ష నిర్వహిస్తున్నారు. కృష్ణా పుష్కరాల నాటికి ఆలయ తొలిదశ అభివృద్ధి పనులను పూర్తిచేసేలా నిరంతరం కృషి చేస్తున్నారు.శాశ్వత ప్రాతిపదికన క్యూ లైన్ల నిర్మాణం, వాహనాల పార్కింగ్,భక్తుల విశ్రాంతి భవనాల నిర్మాణం, ప్రసాదం పోటు, అన్నప్రసాద కేంద్రం, మరియు తాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచి కేశఖండన శాలలను నిర్మించి క్రౌడ్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సంప్రదింపులు జరుపుతూ ఆయన సలహాలు సూచనలను తీసుకుంటున్నారు.భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శన భాగ్యం కల్పించేలా చర్యలను చేపడుతున్నారు.దసరా ఉత్సవాల సమయంలో అవుతున్న వృధా ఖర్చులను తగ్గించి ఇంద్రకీలాద్రిని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసి క్యూ లైన్ల ఆధునీకరణ ద్వారా భక్తులకు శీఘ్ర దర్శనం కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.. ప్రసాద్ పథకం ద్వారా కేంద్రం నుంచి అదనపు నిధులను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తూ అధికారుల, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఏపీ లోనే రెండవ అతిపెద్ద ఆలయమైన ఇంద్రకీలాద్రి రూపురేఖలు మార్చడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు..

# 'కౌశల్ వికాస్' తో యువతకు నైపుణ్యాభివృద్ధి





**విజయవాడ పశ్చిమ, జూన్ 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా యువతలో నైపుణ్యాలను గుర్తించి, అందుకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని 17వ ఆంధ్ర బెటాలియన్ ట్రైనింగ్ జె.సి.ఒ సుబేదార్ భూపాల్ రెడ్డి అన్నారు. 17 (ఎ) బెటాలియన్ కెబిఎన్ కళాశాల ఎన్ సి సి, కంప్యూటర్ విభాగాల సంయుక్త నిర్వహణలో 'ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం %-% కౌశల్ సమృద్ధి ఔర్ రోజ్ గార్' అనే అంశంపై వర్క్ షాప్ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మనదేశ యువతలో నిరుద్యోగ రేటు 6.2 శాతం కన్నా ఎక్కువ ఉందని, ఈ శాతాన్ని తగ్గించడం కోసం కౌశల్ యోజన పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. స్వల్ప కాలిక శిక్షణ, రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్, స్పెషల్ ప్రాజెక్ట్ లు అనే విభాగాలుగా శిక్షణ అందిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ యువతకు మెరుగైన జీవనోపాధి అందించడానికి కౌశల్ యోజన ఉపయోగిస్తుందన్నారు. ఎన్.సి.సి. అధికారి కె.పి.టి విజయభాస్కర్ మాట్లాడుతూ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ బి.సి. పాండే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విభిన్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కంప్యూటర్ విభాగాధిపతి రవీంద్ర, 17 వ ఆంధ్ర బెటాలియన్ హవల్దార్ చంద్రమోహన్, ఐ.క్యు.ఎ.సి కో ఆర్డినేటర్ షమీమ్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలను మానుకోండి - లూనా జబీన్

తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు.



**కనిగిరి జూలై11 వార్తా ప్రభ ప్రతినిధి** స్త్రీ లేనిదే జననం లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు సృష్టే లేదని అంటారు. మనమందరం అలాగే భావిస్తాం. కానీ కొంతమంది వైసీపీ పార్టీ నాయకులు స్త్రీ ని అగౌరవపరచనిదే మా పార్టీయే లేదనే తీరులో ముందుకువెళ్తున్నారని పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షేక్ లూనా జబీన్ అన్నారు. ఆమె మాట్లాడుతూ కొవ్వూరులో ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న ఒక వైసీపీ నాయకుడు చెల్లి వరుస అయిన కొవ్వూరు శాసనసభ్యురాలు అయినా ప్రశాంతి రెడ్డి ని ఎంతో దారుణంగా మాట్లాడిన సంఘటనను మనం చూశాం. పెద్ద వయసురాల్కైన ఒక మహిళ గురించి అంత నీచంగా మాట్లాడటం యావత్ సమాజం ఖండిరచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్ద పీట వేస్తున్నారు. వైద్య, విద్య, మహిళలు ముందుంటున్నారు. కానీ రాజకీయాలలో మహిళలు తక్కువగా ముందుకు వస్తున్నారు. మాలాంటివారు రాజకీయాలలోకి వస్తున్నారంటే వారు ఒకరితో తిట్టించుకోవడానికో.. లేదంటే మా క్యారెక్టర్ గురించి మాట్లాడుతుంటే ఊరికనే ఉండడానికో మేము రాజకీయాల్లోకి రావడం లేదు. విలువలతో కూడిన రాజకీయాలు చేయడానికే మేము రాజకీయంలోకి వచ్చాం. అలాగే ప్రజాసేవ చేయడానికే రాజకీయాలలో ఉన్నామని లూనా జబీన్ అన్నారు. తెలుగుదేశం పార్టీని చూస్తే ఎవరైనా సోషల్ మీడియాలో ప్రక్కపార్టీ మహిళలపై చిన్నపోస్టు చేసినా సరే చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ వారు. అదీ తెలుగుదేశం పార్టీ యొక్క గొప్పతనం. ఆనాడు ఎన్టి రామారావు నుండి ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు మహిళలకు పెద్ద పీట వేస్తున్నారు. మహిళలకు మొట్టమొదట స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు. మహిళలకు సమాన హక్కును కల్పించింది తెలుగుదేశం పార్టీ. మహిళలు ఎన్ని కష్టాల్కైనా ఓర్చుకుంటారు. ఎన్ని బాధలన్కైనా తట్టుకుంటాము. కానీ క్యారెక్టర్ గురించి మాట్లాడితే మాత్రం ఆదిపరాశక్తిగా మారతారని లూనా జబీన్ అన్నారు.

# అంగన్వాడి చిన్న పిల్లల పట్ల అజాగ్రత్త వహించవద్దు.

## అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన ఎంపీపీ రామిశెట్టి.





**ముదినేపల్లి జూలై 11 (వార్తా ప్రభ)**ఈ ఉదయం ముదినేపల్లి మండలం,గురజ గ్రామం లో అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు.అంగన్వాడి సెంటర్లో పిల్లలు,గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు.ఆట వస్తువులు, కోడిగుడ్లు పరిమాణం,బరువు అంశంలోప్రమాణాలు ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలన్నారు.అంగన్వాడి కేంద్ర పరిధిలో పిల్లల పట్ల అజాగ్రత్త వహించవద్దన్నారు.పౌష్టికాహారం అందించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. అలాగే పిల్లల ఆరోగ్యం పలు విషయాలను అంగన్వాడీ సిబ్బంది కీ తెలిపారు.ఈ కార్యక్రమంలో,రాష్ట్ర అధికారుల ప్రతినిధి మొట్రూ ఏసుబాబు, ముదినేపల్లి మండల పరిషత్ వైస్ –ఎంపీపీ 2 రాచురి రాధ, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు రాచురి కుమార్,కలిదిండి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, మీసాల రామకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడపల్లి రంగరావు,సీనియర్ నాయకులు పుట్టి సుబ్బారావురాచురి గణేష్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 40 వ డివిజన్ లో పండుగలా తెదేపా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ జూలై 11(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 40 వ,డివిజన్ తెదేపా అధ్యక్షులు పునుగుపాటి చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో బూత్ నెంబర్స్ 25,41,42,45, బూత్ ల్లో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం పండుగలా నిర్వహించారు.నాగార్జున వీధి ,భవాని హాస్పిటల్ రోడ్డు, అల్లుడుపేట, తొలి అడుగు కార్యక్రమం జరిగగా..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలన ,తల్లికి వందనం,దీపం పథకం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,యువతకు ఉద్యోగాలు,రైతు సంక్షేమం,అన్నా క్యాంటీన్ పునరుద్ధీకరణ,సంవత్సరంలో రాష్ట్రానికి ఇచ్చిన కొత్త కంపెనీలు,పథకాలు పై ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు బబ్బూరి నారాయణస్వామి, గూడూరు కొండయ్య, ఉప్పులూరి శివాజీ, బబ్బూరి శ్రీను, 38 వ,డివిజన్ అధ్యక్షులు సురభి బాలు,39 డివిజన్ అధ్యక్షుడు శివ శర్మ , పచ్చ వెంకటరావు టిడిపి నాయకులు బండి లక్ష్మి, పీతా అరుణ,పోలమ్మ అలివేలు సుశీల బూత్ కన్వీనర్లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టి బి నియంత్రణ కోసం ప్రజల సహకారం ఎంతో అవసరం





**విజయవాడ పశ్చిమ జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టి బి నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్ర ప్రభుత్వ లక్ష్యం సాధనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అందరూ తమ సహకారాన్ని అందించాలని టి బి నియంత్రణ విభాగం వైద్యులు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా పాత రాజ రాజేశ్వర్ పేట లోని 56వ డివిజన్ లో 222 సచివాలయం నందు టి బి నియంత్రణ చర్యలు చేపట్టారు. టిబి వ్యాధి నీ ముందుగా గుర్తిచుటకు సి వై టి బి టెస్ట్ ను డాక్టర్ మనోజ్ఞ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి సిబ్బంది,ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎమ్ లు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎబివిపి విజయవాడ శాఖ భారీ ర్యాలీ




**విజయవాడ పశ్చిమ జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏ బి వి పి 77 వ,ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఏ బి వి పి ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని పిబి సిద్ధార్థ కళాశాల మైదానంలో జెండా ఆవిష్కరించిన అనంతరం సిద్ధార్థ కళాశాల నుండి ఈట్ స్ట్రీట్ వరకు విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎబివిపి జాతీయ కార్యదర్శి శ్రావణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబివిపి 1949 జూలై 9న ఐదుగురితో ప్రారంభమై ఈరోజున 60లక్షల మంది సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. ఎబివిపి విద్యార్థి ఒక విద్యార్థి సంఘమే అయినప్పటికీ ఒక విలక్షణమైనది అని అన్నారు. భారత్ మాతాకి జై అంటూ విద్యార్థుల్లో దేశభక్తి నింపి విద్యార్థులను దేశం ప్రథమం అనే భావాన్ని నింపుతుందన్నారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడటంలో ఎబివిపి ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి గా పాల్గొన్న ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి మాట్లాడుతూ జ్ఞానం, శీలం, ఏకత అనే మూడు సూత్రాలను విద్యార్థుల్లో పెంపొందించి తద్వారా దేశరక్షణ కోసం పనిచేసేలా ఎబివిపి విద్యార్థులను తయారుచేస్తుందన్నారు. ఎబివిపి యొక్క సభ్యత్వం ప్రపంచంలో దాదాపు 50 దేశాల జనాభా కన్నా కూడా ఎక్కువన్నారు.భారతీయ సంస్కృతిని సంప్రదాయాలను విద్యార్థులు అలవరచుకొని జీవించాలని నేర్పిస్తోందన్నారు, ఎవరైనా ఆర్మీలో చేరాలని చేయలేకపోతే ఎబివిపి లో చేరి దేశానికి సేవచేయండని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర సంఘటన మంత్రి సుమన్ గారు, ఎబివిపి ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ దుర్గా రావు,ఎస్ ఎఫ్ డి రాష్ట్ర కన్వీనర్ సుబ్రమణ్యం ,కార్యకర్తలు అఖిల్,బాలకాసిం,మురళి,రిషి,అమీర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి వరం ముఖ్యమంత్రి సహాయనిది -మంత్రి పార్థసారధి

**ఆగిరిపల్లి,జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని,అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరిపల్లి మండలం సింహాద్రి అప్పారావు పేట గ్రామానికి చెందిన ఎమ్, సీతామహాలక్ష్మీ కుటుంబానికి రూ:2.50,లక్షల. ఎల్, ఓ, సి, పత్రాన్ని అందించిన మంత్రి కొలుసు పార్థసారధి,ఎస్.ఎ, పేట గ్రామానికి చెందిన ఎమ్. మహాలక్ష్మి కుటుంబ సభ్యులు అనారోగ్యంతో ఆర్థికంగా బాధ పడుతున్నామని,విజయవాడలో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స



పొందుతున్నారని వారి చికిత్స కోసం, ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రివర్యులు కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకురాగా, కేవలం గంటలో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2.50, లక్షల రూపాయల ఎల్. వో.సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎల్.ఓ.సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని,ఇలాంటి ప్రజా ప్రతినిధిని మునుపెన్నడూ చూడలేదని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయుడు షేక్ ఫైమర్ సాహెబ్ కు ఘనసన్మానం...




**పెనుగంచిప్రోలు, జులై 11( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ అనిగండ్లపాడు నందు గత ఎనిమిది సంవత్సరాలుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఇటీవల జరిగిన బదిలీ కౌన్సిలింగ్ నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ ముండ్లపాడునకు బదిలీ అయిన సందర్భంగా షేక్ ఫైమర్ సాహెబ్ సేవలకు గుర్తింపుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగినేని రామకృష్ , షేక్ షాహిన బేగం , షేక్ పుల్లా సాహెబ్ , కోట వెంకటేశ్వరరావు ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజనవాడ అనిగండ్లపాడు ప్రధానోపాధ్యాయులు శెట్టి పోగు రాము , పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికులు, సానిటరీ వర్కర్లు షేక్ ఫై మర్ సాహెబ్ ను ఘనంగా సన్మానించారు.

## సబ్ స్టేషన్లు పరిధిలో విద్యుత్ నిలుపుదల

**కంకిపాడు జులై 11 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని వివిధ సబ్ స్టేషన్లు పరిధిలో విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు గుణదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి హరిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈడుపుగల్లు, కోలవెన్ను, సబ్టేషన్ పరిధిలో మరమ్మత్తు పనులు చేపట్టడం వలన ఉదయం 8 గంటలు నుంచి10 గంటలు వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్లు పరిధిలోని గ్రామాలు కేజీ లాక్, ఈడుపుగల్లు, కోలవెన్ను, కుందేరు గ్రామాల ప్రజలు రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## వైసిపి నాయకులు మంచాల గంగయ్య, మోట్రు రవి ని పరామర్శించిన ఎంపీపీ





**ముదినేపల్లి జూలై 11 (వార్తా ప్రభ)**ముదినేపల్లి మండల ఎస్టి సెల్ అధ్యక్షులు మంచాల గంగయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా,ముదినేపల్లి మండల పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురజ గ్రామంలో వారి స్వగృహానికి చేరుకుని పరామర్శించారు.అలాగే గ్రామ నాయకులు మోట్రూ రవి శాస్త్ర చికిత్స జరగగా,వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అయన కోరారు.ఈ కార్యక్రమం లో... జిల్లా అధికార ప్రతినిధి మోట్రూ ఏసుబాబు,ముదినేపల్లి మండల పరిషత్ వైస్ -ఎంపీపీ 2 రాచురి రాధ, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు రాచురి కుమార్,కలిదిండి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బత్తిన కిషోర్,మీసాల రామకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడపల్లి రంగరావు,సీనియర్ నాయకులు పుట్టి సుబ్బారావు,రాచురి గణేష్ కుమార్, వైయస్సార్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు

**విజయవాడ పశ్చిమ జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.వి.రాజ శేఖర బాబు పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈ నెల 10 తేదీ నుండి అక్టోబర్ 9 వ,తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు లో ఉంటాయి.నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన మరియు ధర్నా కార్యక్రమాలును పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని సి పి ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

# సంక్షేమం అభివృద్ధే లక్ష్యం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్...

**కృత్తివెన్ను జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల పరిధిలోనినిడమర్రు గ్రామం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలును ప్రజలకు వివరించి, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులుకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసీ రావు మండల పార్టీ ప్రధానకార్యదర్శి పిన్నెంటి రత్తయ్య డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు వైస్ డీసీ చైర్మన్ బొర్రా ఏడు కొండలు సర్పంచ్ బస్వాని బంగారు రాజు, కూనసాని చిన్నా, తమ్ముమురళీ,తమ్ము వీర్రాజు,వేముల హరిబాబు, దాసరి బాల ఏసు, జల్లా మల్లికార్జున అంగరరంగనాథ్ మువ్వల జోషి నాగిడిచెన్నకేశవరావు వలవలతాతాజి కొప్పర్తి రంగారావు, చేకూరి వెంకట్రావు, నడకుదిటి ఆంజనేయులు, కూనసానిశీను, పాలపర్తి తాతాజీ, పాలపర్తి ప్రకాష్, బస్వాని అశోక్, కొక్కిలిగడ్డ పరమేశ్వరావు,జల్లా దానయ్య, జిల్లా రమేష్, నడకుదిటి



వెంకటరెడ్డి, యాదంరెడ్డికొండ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

# ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల....




**కృత్తివెన్ను జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి సంవత్సరం జూలై 11న నిర్వహించబడే ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు కలిసి ఈ ప్రత్యేక రోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జనాభా ఆవశ్యకత మరియు ప్రజల బాధ్యతల గురించి వివరించారు. అర్థశాస్త్ర అధ్యాపకులు జే చలం ప్రసాద్ మాట్లాడుతూ కుటుంబ ప్రణాళిక లింగ సమానత్వం స్త్రీల సాధికారిత, ఉద్యోగ అవకాశాలు కల్పనా మొదలగు అంశాల గురించి సవివరంగా విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు



విద్యార్థులు జనాభా పెరుగుదల వాటి సమస్యలు వనరుల లభ్యత పర్యావరణ ప్రభావము తదితర అంశాలపై అభిప్రాయాలను వివరించారు. ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను వరుసగా ఆర్ సంతోష్ కుమార్ జి శ్రీవల్లి ఎం భాగ్యలక్ష్మి లకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందించబడ్డాయి కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బండి దేవ జయరాజు, ఆర్ హిమాలనీ దేవి ఆనంద్ కుమార్ బెనర్జీ సత్య రాజేష్ రామారావు జోష్ణ సుజాత నాగరత్నం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి




**ఇబ్రహీంపట్నం,జూలై 11(వార్తా ప్రభ ప్రతినిధి):** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం తక్షణమే జీతాలు పెంచాలని, అర్హత, నైపుణ్యం, సర్వీసు ను పరిగణనలోకి తీసుకుని ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు 15 వేలు జీతం వస్తే పిఎఫ్ ఈఎస్ఐ కటింగ్ పోను 13వేలు చాలి చాలని జీతాలతో ఏవిధంగా జీవించాలో ప్రభుత్వం – అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను కూడా నిలిపివేయటం తో తల్లికి వందనం – ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెరిగిన ధరలు ఇంటి అద్దెలు పిల్లల స్కూలు ఫీజులు,వైద్య ఖర్చులు వీపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి ఇంజనీరింగ్ వర్కర్స్ మేస్త్రి యం వాసు, ఎలక్ట్రిషన్ శ్రీను, శివరామకృష్ణ, ఫిట్టర్స్ ఆర్ శ్రీను, దుర్గా రావు, అప్పలరాజు, వెల్డర్ టి డుమ్మిక్ రాజు, రాజేష్, వాల్ ఆపరేటర్స్ రాంబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాట్యాచార్య శివకుమార్ దంపతులకు ఘన సత్కారం



**ఇబ్రహీంపట్నం, జూలై 11(వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వ్యవస్థాపక కార్య దర్శి, నాట్యాచార్య సప్పా శివకుమార్ దంపతులకు ఘన సత్కారం లభించింది. గురు పౌర్ణమిని పురస్కరించుకుని కొండపల్లి పట్టణంలోని ఆయన శిష్యులు అందరూ కలిసి గురువారం రాత్రి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్యులంతా కూచిపూడి నాట్యంలో మంచి ప్రతిభ కనబరచాలని ఆశీర్వదించారు

## మధ్యాహ్న భోజనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే



**విస్సన్నపేట జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని పుట్రెల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మధ్యాహ్న భోజన కార్యక్రమ పంపిణీని ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులను రోజువారీ ఇచ్చే మెనూ గురించి ఆహార పదార్థాల రుచి సుచి తదితరాలను అడిగి తెలుసుకున్నారు. వారితో మమేకమై సహపంతిభోజనం చేస్తూ మన ప్రభుత్వం అందరికీ అన్ని ఇస్తుందని ఇష్టంగా చదువుకొని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు కని పెంచిన తల్లిదండ్రులకు ఉంటున్న ఊరికి మంచి పేరు తేవాలన్నారు. ఎలాంటి అవసరాలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకు రావాలి నేను ఉన్నానని మరిచిపోవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మొవ్వ మండలంలో పంచాయతీ కార్యదర్శులకు నిలిచిన జీతాలు

**పెడన జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొవ్వ మండలంలో పంచాయతీ కార్యదర్శులు జూనియర్ అసిస్టెంట్లు అటెండర్లకు జీతాలు నిలిచాయి. సర్వే పి 4 లక్ష్యాలు చేరుకోనందున జీతాలు నిలిపివేసినట్లుగా సమాచారం. ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలబిల్లులు పెట్టవలసి ఉంటుంది. అయితే గడువు దాటినప్పటికీ మండల పరిషత్ అధికారులు ఈ పని చేయలేదని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై డి ఎల్ పి ఓ ను వార్తా ప్రతినిధి వివరణ కోరగా ఈ సమస్యను పరిష్కరించే అధికారం తనకు లేదని జిల్లా పరిషత్తు సీఈఓ పరిధిలో ఉంటుందని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కార్యదర్శులు కోరుతున్నారు.

## భద్రాచలం సీతారాముల సన్నిధిలో బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జూలై 11 వార్తా ప్రభ ప్రతినిధి** భద్రాచలంలో సీతా సమేతంగా కొలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం దేవస్థానంలో ప్రతి శుక్రవారం ఆ సీతారాముల కు బంగారు తొడుగు ఆభరణాలను అలంకరిస్తారు. శుక్రవారం సీతారాముల దర్శనం సకల సంపదలకు, ఆయురారోగ్యాలకు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని, అఖండ కోటి బ్రహ్మాండ నాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. యడవల్లి వెంకట్ రెడ్డి, పత్తిపాటి నాగయ్య సీతారాముల వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

### ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి రూ 5 లక్షల ఎల్.ఓ.సీ అందజేసిన

## ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 48 వ డివిజన్ వాగు సెంటర్ కు చెందిన అమర చైతన్య (37) హృద్రోగం తో బాధపడుతూ హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో వారు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ను కలిశారు.ఆయన ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా రూ 5 లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడు భార్య నాగలక్ష్మికు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందించారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా పత్రిక ఎడిటర్ శరత్ చంద్ర, కూటమి నేతలు బంకా సురేష్, కొంపెల్ల శ్రీనివాసరావు, దేవిన హరిప్రసాద్, పగడాల కృష్ణ, పోతిన భేసు కంటేశ్వరుడు, జ్ఞాన బాలన్,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, దొడ్ల రాజా, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

## రాజీవ్ గాంధీ పూల మార్కెట్ కూరగాయల మార్కెట్ తరలింపు నకు పరిశీలన

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అజిత్ సింగ్ నగర్, ఎక్సెల్ ప్లాంట్ నందు పర్యటించి వన్ టౌన్ రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ పూల మార్కెట్, కూరగాయల ను తరలించేందుకు ఎక్సెల్ ప్లాంట్ వద్ద గల స్థలాన్ని పరిశీలించారు. సౌత్ సెంట్రల్ రైల్వే స్థలంలో ఉన్న విజయవాడ వన్ టౌన్ రాజీవ్ గాంధీ పూల మార్కెట్, కూరగాయల మార్కెట్ ను అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో తరలించేందుకు గల అవకాశాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ ను దర్శించుకున్న శ్రీ శ్రీ శ్రీ స్వామి వేదానంద సరస్వతి...



**పెనుగంచిప్రోలు, జులై 11( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నీ గంపలగూడెం మండలం తోటమూల గ్రామం శ్రీశ్రీశ్రీ స్వామి వేదానంద సరస్వతి దిగంబర నాగ బాలాజీ మహారాజ్ స్వామి వారు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారినీ శుక్రవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం తరుపున సూపర్డెంట్ లక్ష్మణ మరియు టెంపుల్ ఇన్స్పెక్టర్ నరసయ్య వారికి వేద ఆశీర్వచనం స్వామి వారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేయటం జరిగినది.

# హిందూ దేవాలయాలపై దాడులు చేస్తే సహించబోము : హిందూ వాహిని







**కుత్బుల్లాపూర్ జూలై 11 (వార్తాప్రభ) :** సూరారం పోలీస్ స్టేషన్ పరిధి గాజులరామారం 125 డివిజన్ కైసర్ నగర్ లో బుధవారం మధ్యాన్నం సమయంలో గుర్తుతెలియని దుండగులు శివాలయం మార్కండేయ ఆలయంలో నంది ,వినాయక విగ్రహాన్ని ధ్వంసం చేసి, నందిపైన ఉన్న వస్త్రాన్ని కాల్చి హుండీలో అగ్గి పుల్లలను వేసి ఆలయంలో గుడి గంటలను విరగొట్టారు. వరుసగా హిందూ దేవాలయాల పైన జరుగుతున్న ఘటనలను హిందూ వాహిని సభ్యులు తీవ్రంగా ఖండిస్తూ ఈదుశ్చర్యకు పాల్పడ్డ వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలను తీసుకురావాలని హిందూ మనోభావాలు హిందూ దేవాలయాలను కాపాడడానికి హిందు వాహిని ఎప్పుడు ముందుంటుందని ఈ దుశ్చర్య పై వ్యతిరేకంగా కైసర్ నగర్ హనుమాన్ ఆలయం నుండి శివాలయం వరకు హిందువాహిని ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూరారం పోలీసులు అతి త్వరలో నిందితులను పట్టుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ర్యాలీ లో ఆలయ కమిటీ, హిందూ వాహిని సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు వివిధ హిందూ సంఘాలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిర్యానీ హెూటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం

**-అక్రమార్జనే లక్ష్యంగా హెూటల్ యజమానుల వాణిజ్యం.**



**జగ్గయ్యపేట జూలై 11 (వార్తప్రభ )** పట్టణంలో పెరుగుతున్న బిర్యానీ హెూటళ్ల సంఖ్యతో పాటు వాటిలో పాటించాల్సిన ఆరోగ్య, భద్రతా ప్రమాణాలపై అధికారుల దృష్టి కన్పించకపోవడం ఆందోళనకరంగా మారింది . పలు ప్రాంతాల్లో హెూటళ్లలో శుభ్రత లేకపోవడం, పాత పదార్థాలు వాడటం, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే సింథటిక్ రంగులను బిరియానీలల్లో వాడడం నియమ నిబంధనలు లేకపోవడం వంటి ఆరోపణలు వెల్లు వెత్తుతున్నప్పటికీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోకపోవడం విశేషంగా మారింది.రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పదంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంకిత భావంతో పనిచేస్తుండగా ఆయన సంకల్పానికి అనుగుణంగా స్థానిక నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారు. కొందరు అధికారులు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసారు అన్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరగకపోవడంతో కొన్ని హెూటళ్ల యజమానులు మిగిలిపోయిన బిర్యానిని డీ ఫ్రిజ్లో పెట్టి మరుసటి రోజుకు దాన్ని మరల ఆ ఆహారాన్ని వేడి చేసి ప్రజలకు దాన్నే అందిస్తున్నారు. దానివల్ల కూడా క్యాన్సర్ తో పాటు అనేక రోగాలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యానికి హానికరమైన విధంగా హెూటల్ యజమానులు ఆహార పదార్థాలను అందించడంలో నిర్భయంగా వ్యవహరిస్తున్నారు.స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం, కొంతమంది అధికారులు అక్రమార్జనే ధ్యేయంగా మౌనంగా ఉన్నారని ఆరోపణలు వస్తున్నాయి.తనిఖీలకు ముందు హెూటల్ యజమానులకు సమాచారం ఇచ్చి కవరింగ్ ఇస్తున్నారనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు చిన్నచిన్న, హెూటళ్ల పై పడి తూతూ మంత్రంగా ఫైన్లు వేస్తున్నారు తప్ప. బడా హెూటల్లో జోలికి వెళ్లడం లేదని కూడా ప్రజలు నుండి పలు ఆరోపణలు వస్తున్నాయి.కల్తీ ఆహారంపై శాశ్వతమైన చర్యలను, సలహాలను, సూచనలనుహెూటల్ యజమానులకు అధికారులు ఇవ్వడం లేదని ఇది ప్రజల ఆరోగ్యాన్ని ఉద్ధరించకుండా కొన్ని లాభదాయక ఒప్పందాలకు దారితీస్తోంది అని కొంతమంది సామాజిక ప్రజలు అభిప్రాయపడ్డారు.వర్షాకాలం ప్రారంభమైంది ఫుడ్ సేఫ్టీ శాఖ తక్షణమే రంగంలోకి దిగకపోతే, ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ప్రజల నుంచి వస్తున్న డిమాండ్లు నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని బిరియాని హెూటళ్లపై స్పెషల్ డ్రైవ్ లను చేపట్టాలి.నిల్వ ఉంచిన మాంసాన్ని, ఆహార పదార్థాలను ఆరోగ్యానికి హాని కలిగించే సింథటిక్ ఫుడ్ కలర్ ను. పరిశుభ్రత నిబంధనల ఉల్లంఘున పై కఠిన చర్యలు తీసుకోవాలని.ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపై సమీక్ష జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని.ప్రజలతో, అధికారులు సంయుక్త సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అదేవిధంగా అధికారుల నిర్లక్ష్యంపై తగిన చర్యలు తీసుకుని, హెూటళ్లను ఆరోగ్య ప్రమాణాల మేరకు నడిపించేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**





**మల్కాజిగిరి : జూలై 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. వర్షాకాల ముందస్తు శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా ఇంటి ముందుకు వచ్చే రిక్షాలను వేయాలని తెలిపారు. పాడైపోయిన టైర్లు కొబ్బరి బొండాల వ్యర్థాలను నిల్వ చేయకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు సీజనల్ వ్యాధులు సంభవిస్తే సమీపంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్, బైరు అనిల్, శానిటేషన్ జవాన్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రొట్టెల పండగలో మొక్కు తీర్చుకున్న చైర్మన్ చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, జులై 11(వార్తా ప్రభ ప్రతినిధి):** మొహరం సందర్భంగా నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగలో మొక్కు తీర్చుకున్నారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు.శుక్రవారం నాడు టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. సందర్భంగా దర్గా ముజావర్లు ఇస్లాం సంప్రదాయం ప్రకారం చైర్మన్ ను సత్కరించారు. గత సంవత్సరం టిడిపి ముస్లిం మైనార్టీ నేత షేక్ మహబూబ్ సుభాని కొండపల్లి మున్సిపాలిటీ బోర్డు ఏర్పడాలని చిట్టిబాబు చైర్మన్ అవ్వాలని నెల్లూరు నుండి రొట్టె తెచ్చి ఇచ్చారు. ఈ ఇటీవల బోర్డు ఏర్పడి చిట్టిబాబు చైర్మన్ అయ్యారు. దీంతో మహబూబ్ సుభాని విజ్ఞప్తి మేరకు నెల్లూరు వెళ్లి రొట్టెల పండుగలో మొక్కు తీర్చుకున్నారు చిట్టిబాబు.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, యువనేత లోకేష్ బాబుకు, ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు అంత మంచే జరగాలని దర్గా వద్ద ప్రార్థన నిర్వహించారు చిట్టిబాబు.

# వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేసిన జగ్గయ్యపేట ప్రొహిబిషన్ ఎక్సైంజ్ శాఖ



**జగ్గయ్యపేట జూలై 11 (వార్తప్రభ)** ఎక్సైంజ్ శాఖ స్వాధీనం చేసుకున్న వాహనాల వేలం ప్రక్రియ శుక్రవారం రోజున జరిగింది.స్థానిక కేంద్ర ప్రొహిబిషన్ ఎక్సైంజ్ కార్యాలయంలో వేలం విధానంలో అమ్మకానికి పెట్టారు. వేలం ప్రక్రియ ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమై మధ్యాహ్నం వరకు కొనసాగింది. వివిధ రకాల వాహనాలు %-% ద్విచక్ర వాహనాలు వేలం వేశారు. వేలం ప్రక్రియలో పలువురు పాల్గొన్నారు. ఆసక్తికరమైన పోటీ మధ్య కొన్నివాహనాలు మార్కెట్ రేటుకంటే తక్కువ ధరకు విక్రయించబడ్డాయి. వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు కొంతవరకు ఆదాయం సమకూరినట్లు ఎక్సైంజ్ శాఖ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైంజ్ శాఖ అధికారులు అసిస్టెంట్ సూపర్వైజర్ విజయవాడ ఆర్ వి రామ శివ, మరియు జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ బి గురవయ్య మాట్లాడుతూ, శాసనబద్ధంగా స్వాధీనం చేసుకున్న వాహనాలను పారదర్శక విధానంలో విక్రయించడమే లక్ష్యంగా వేలం నిర్వహించాం. తద్వారా పౌరులకి కూడా సరసమైన ధరకు వాహనాలు లభించాయి, అని పేర్కొన్నారు.ఇలాంటి వేలాలను నిరంతరంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని, తద్వారా పౌరులకు మరియు ప్రభుత్వానికి సమానంగా ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ప్రొహిబిషన్ ఎక్సైంజ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యాసిడ్ గోడౌన్ ను సీల్ వేసిన విఎంసి సిబ్బంది





**విజయవాడ పశ్చిమ జూలై 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో విద్యాధరపురంలోని లక్ష్మీ నగర్ నందు గల యాసిడ్ గోడౌన్ను, నివాస ప్రాంతాలలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. దీనిపై చుట్టుపక్కల వారు అభ్యంతరం తెలియజేయగా యాసిడ్ గోడౌన్కి శుక్రవారం ఉదయం కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం ఆదేశాల ప్రకారము, నగరపాలక సంస్థ సిబ్బందితో ఆ యాసిడ్ గోడౌన్ నుకు సీలు వేసారు.సర్కిల్ వన్ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి అన్నపూర్ణ ,సర్కిల్ వన్ శానిటరీ సూపర్వైజర్ సోమరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు,శానిటరీ మేస్త్రీ కొండా రామిరెడ్డి ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి కోసం పి.ఆర్.టి.యు. నాయకులు గడ్డం నారాయణ రావు 10 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు, జులై 11(వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (హెచ్.డబ్ల్యు) సుబ్బాయిగూడెం నందు శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కొరకు పి.ఆర్.టి.యు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గడ్డం నారాయణరావు 10, వేలు(పదివేలు) రూపాయలు విరాళంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పగడం సుధాకరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిలారు.సుధారాణి లకు అందజేశారు.ఈ సంవత్సరమే మోడల్ ప్రైమరీ పాఠశాలగా మారిన ఈ పాఠశాల అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నారాయణరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కొత్తా జ్యోతి, మర్రి ప్రభాకర్, సిహెచ్.కవిత తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లలను గుర్తింపు..



పెనుగంచిప్రోలు, జులై11( వార్త ప్రభ) పెనుగంచిప్రోలు గ్రామం లో బడిబయట పిల్లలను ఎంఈఓ రవీంద్ర గుర్తించారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం పరిధిలో శుక్రవారం భిక్షాటన బొమ్మలకొట్ల వద్ద కూలీ పనులు చేస్తున్న పిల్లలను గుర్తించారు.పిల్లలతో పనులు చేయించరాదు అని నిర్వాహకులకి తెలియజేశారు. పాఠశాలకు వస్తేనే తల్లికి వందనం వస్తుందని చెప్పి చదువు యొక్క విలువను తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు గోపాలరావు, బాబు, సాంబశివరావు, అటెండర్ గిరి పాల్గొన్నారు.

# పల్లెల్లో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాలు

**ఇబ్రహీంపట్నం, జూలై 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. పారిశుధ్యం, వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులు, అప్రమత్తతపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధులను ప్రేరేపించే దోమలు, క్రిమికీటకాల నుంచి ప్రబల వ్యాధులు నివారణ చర్యలను ప్రజలకు వివరించారు. తాగునీరు, పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ యాప్ లో ప్రజలందరూ స్వచ్ఛతపై వారి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. అలాగే స్వచ్ఛతను పాటించి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. గుంటుపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా కవిత, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య, డ్వామా పీడీ ఎ.రాము, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సునీత శర్మ, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్హీన్, వెలుగు ఏపీఎం శోభన్ బాబు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ప్రమీల, గ్రామ సమాఖ్య సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.




# కాంగ్రెస్ లో ఆలీబాబా అరడజను దొంగలు

***నియోజకవర్గంలో ఎర్రబెల్లి కక్షపూరిత రాజకీయాలు***

***ఉంటే పాలకుర్తి లో లేకుంటే జనగామ లో ఇది ఎర్రబెల్లి తీరు***





**తొర్రూర్ జులై 11(వార్తా ప్రభ)** పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో మూడు పువ్వులు ఆరు కాయలు కొనసాగుతున్న తరుణంలో, ఎర్రబెల్లి భజనపరులు ఝాన్సీ రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటూ కోవర్ట్ రాజకీయాలు చేసుకుంటూ 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం లేదని అడ్డుకున్న ఎర్రబెల్లికి సవాల్గా తన వారసత్వమైన యశస్విని రెడ్డి బరిలో దించి దయాకర్ రావు ను చిత్తుచిత్తుగా ఓడించింది. ఎర్రబెల్లి ఝాన్సీ రెడ్డి పై ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన అదరకుండా బెదరకుండా మళ్లీ చూడకుండా మడిమ తిప్పకుండా ఝాన్సీ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించింది. కానీ ఎర్రబెల్లి అంతటితో ఆగకుండా శశి పాలుడు 101 తప్పు చేసినట్లుగా, చేసుకుంటూ పోయి వెనకటికి ఒక సామెత చెప్పినట్టు "ఎవడు తీసుకున్న గోతిలో వాడే పడతాడు అన్న చందంగా" పాలకుర్తి ప్రజల ఇచ్చిన తీర్పు ఎర్రబెల్లికి చెంపపెట్టయింది. ఎవరైనా ఓడిపోతే దాని నుండి గుణపాఠం నేర్చుకొని, ప్రజల యొక్క తీర్పును గౌరవించి పని చేస్తా రు కానీ ఎర్రబెల్లి మాత్రం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ పదవి పోయిన పదవుందనే భ్రమలోనే పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని చిన్నాభిన్నం చేయాలని ఉద్దేశంతో తన మోచేయినీరు తాగిన భజనపరులని కాంగ్రెస్ కండువాలు కప్పుకోమని చెప్పి అడుగడుగునా ఝాన్సీ రెడ్డి కార్యక్రమాల్ని కోవర్ట్ లా ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటూ ఝాన్సీ రెడ్డి పై ఆమె కుటుంబీకులపై మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అడ్డుపడిన ఎర్రబెల్లి తన అనుచర వర్గాన్ని కాంగ్రెస్ పార్టీలో చేరమని సలహాలిచ్చి, మేక వన్నె పులుల్లాగా ఝాన్సీ రెడ్డి వెనుక తిప్పుతూ పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ విచ్ఛిన్నం మవుతుందని తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు అనంతరం ఝాన్సీ రెడ్డిని రాజకీయంగా డ్యామేజ్ చేయాలని ఎర్రబెల్లి కోవర్టులు భూదందాలకు గ్రామాల లో తగాదాలకు సెటిల్మెంట్లకు పూనుకొని వసూలురాజాలుగా నాలుగు నెలలు గడవక ముందే శిఖండి అవతారం ఎత్తారు. వీరి యొక్క కదలికలను గుర్తించిన ఝాన్సీ రెడ్డి వారి యొక్క ఆగడాలకు అడ్డుకట్ట వేయడంతో "శివుడి వరం పొందిన బస్మాసురుడు శివుడు నెత్తిన్నే చేయి పెట్టబోయిన చందంగా ఝాన్సీ రెడ్డి రాజకీయాలపై తప్పుడు ఆరోపణలు చేయడం, ఆనవాయితీగా మార్చుకోవడం చర్చనీయాంశంగా మారింది. కష్టపడ్డా కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి ఉన్నప్పటికీ కండువాళ్ళు మార్చిన కోవార్డులే పార్టీ మనగడకు ప్రమాదం చేకూర్చాలని పనిచేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. గత ఎన్నికల్లో ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం లేదని తన కోడల్ని బరిలో దించబోతుందని ఆమె ఎర్రబెల్లి చేతిలో ఓడిపోతుందనిప్రగల్బా పలికి, వ్యక్తి ఎర్రబెల్లి గెలుపు తలకిందులు కాగానే గతంలో తాను చేసిన కాంట్రాక్టు పనుల పెండింగ్ బిల్లులు వసూలు చేసుకోవాలని ఉద్దేశంతో ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలనుసారం కాంగ్రెస్ కండువా కప్పుకుని, పొద్దంతా ఝాన్సీ రెడ్డితో పొద్దుగూకగానే దయాకర్ రావు ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతున్నాడని వదంతులు వినిపిస్తున్నాయి. ఆనాడు అలీబాబా అరడజను దొంగల్లో ఇతను కూడా ఒకడు ఇలాంటి వాడు అటువైపు మాట్లాడుకుంటూనే ఇటువైపు ఝాన్సీ రెడ్డి పక్కనే సుద్ద పూసలాగా విన్యాసాలు చేస్తున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఝాన్సీ రెడ్డి వీరిపై సీత కన్ను వేయాల్సిందే అని స్థానికులు అంటున్నారు. ఏ రోటి కాడ ఆ పాట పాడే , ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ కండువాళ్ళు కప్పుకునే రాజకీయ బిక్షాటకుల పట్ల కోర్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఈ అర డజన్ దొంగలు పాలకుర్తి నియోజకవర్గం అంతా పర్యటిస్తూ "అవ్వకు బువ్వ పెట్టలేనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా" పాలకుర్తి ప్రజల్ని కన్ఫ్యూజ్ చేయడం కొరకు, ఝాన్సీ రెడ్డి పై ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు మీడియాలో తప్పుడు కథనాలు, ప్రచురింప చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు పొద్దంతా వార్ సాయంత్రం బార్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రబెల్లి ఏరా రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అడ్డంకిగా మారి దయాకర్ రావుతో ప్యాకేజీల పర్వం కొనసాగించాలని చూస్తున్నట్టు సమాచారం.

## సున్నంపాడు పోస్ట్ ఆఫీస్ లో

# రూ.50 లక్షలకు పైగా గోల్ మాల్

## చేతివాటం ప్రదర్శించిన పోస్ట్ మాస్టర్

- సుకన్య సమృద్ధి యోజన, ఆర్ డి, సేవింగ్స్ ఖాతాల నుంచి సొమ్ము స్వాహా
- ఏడేళ్ల నుంచి కొనసాగుతున్న డబ్బు స్వాహా వ్యవహారం
- ఖాతాదారుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోస్టల్ శాఖ విజయవాడ డివిజన్ అధికారులు.
- ఆందోళనలో ఖాతాదారులు
- కష్టపడి కూడగట్టుకున్న ప్రజల సొమ్మును పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారిణి స్వాహా చేసింది.







**జి.కొండూరు,జూలై 11 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండలపరిధిలోని సున్నంపాడు గ్రామంలోని పోస్టాఫీసు లో సుమారు రూ.50 లక్షలకు పైగా నిధులు గోల్‌మాల్ అయినట్లు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. వృద్ధులు, మహిళల ఆర్‌డీ, సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, సేవింగ్స్ ఖాతాలే లక్ష్యంగా పోస్ట్ మాస్టర్ ఈ అవినీతికి పాల్పడింది. పోస్ట్ ఆఫీస్ లో నిధులు గోల్ మాల్ అయ్యాయని తెలుసుకున్న ఖాతాదారులు లబోదిబో మంటున్నారు.తాము దాచుకున్న డబ్బులు తిరిగి ఇచ్చే యాలంటూ పోస్ట్ ఆఫీస్ ముందు ఆందోళన కు దిగారు.

**నిధులు గోల్మాల్ వ్యవహారం ఎలా బయటపడిందంటే:** గ్రామానికి చెందిన వేమా వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందారు.ఆయన సున్నంపాడు గ్రామ పోస్ట్ ఆఫీస్ లో సుమారు రెండు లక్షల రూపాయలు వరకు డిపాజిట్ చేసియున్నాడని, ఆయన కుమార్తె లక్ష్మీ పోస్ట్ మాస్టర్ దగ్గరికి వెళ్లి డబ్బులు కావాలని అడుగుతుంటే ఆ పోస్ట్ మాస్టర్ డబ్బులు ఇవ్వకుండా తప్పించుకునే ధోరణితో వ్యవహరించడంతో అనుమానం వచ్చి లక్ష్మీ విజయవాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి తన తండ్రి అకౌంటు చెక్ చేయించగా జీరో బ్యాలన్స్ ఉన్నట్లు చూపించడంతో వెంటనే పోస్టల్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో అధికారులు గురువారం సున్నంపాడు గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ కి వచ్చి ఎంక్వైరీ మొదలు పెట్టారు.ఈ ఎంక్వైరీ లో కొన్ని ఖాతాలను తనిఖీ చేయగా సుమారు రూ. 22 లక్షల వరకు డబ్బు మాయమైనట్లు గుర్తించారు.శుక్రవారం కూడా అధికారులు విచారణ కొనసాగుతుంది.అయితే ఎంక్వయిరీ పూర్తయిన తర్వాతే మాత్రమే ఎంత సొమ్ము గోల్ మాల్ అయ్యింది చెప్పగలమని విచారణ అధికారులు చెబుతున్నారు.

**ఒక్కొక్క ఇంటిలో ఇద్దరు నుంచి నలుగురు కి ఖాతాలు:** పోస్ట్ ఆఫీస్ లో వృద్దులు, మహిళల సేవింగ్స్, ఆర్ డి, సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ఖాతాలు ఒక్కొక్క ఇంటి నుంచి ఇద్దరూ లేదా నలుగురికి ఉన్నాయి. వీరు ప్రతి నెల ఖాతాలో రూ 500 ల నుంచి రూ.2000 లు వరకు జమ చేస్తున్నారు.ప్రతి ఖాతాలో రూ. 10 వేల నుంచి రూ.3 లక్షల వరకు డబ్బులు జమ చేసినట్లు తాదారులు చెబుతు న్నారు.ఈ లెక్కన గ్రామంలో 350 నుంచి 400 మంది ఖాతాదారులు ఉన్నారు.ఈ ఖాతాల నుంచి కోటి రూపాయలకు పైగా సొమ్ము ను పోస్ట్ మాస్టర్ స్వాహా చేసి ఉంటారని ఖాతాదారులు గగ్గోలు పెడుతున్నారు.ఖాతాదారులు సొమ్ము చెల్లించిన పుడు పుస్తకాల్లో ఎంట్రీ వేయకుండా, కొన్ని ఎంట్రీ వేసి ఆన్‌లైన్ చేయకుండా చిన్న, చిన్న మొత్తాలు మొత్తంగా రూ.కోటి కి పైగా దారి మళ్లించిందని వాపోతున్నారు.ఖాతా బుక్ లు కూడా ఖాతాదారులకు ఇవ్వకుండా పోస్ట్ మాస్టర్ పుస్తకాలను తన దగ్గర పెట్టుకుని,ప్రతినెలా ఖాతాదారులు పోస్ట్ ఆఫీస్ కి వచ్చి చెల్లించే డబ్బును తీసుకొని ఖాతా పుస్తకాల్లో ఎంట్రీ చేయకుండా ఆ సొమ్ము మొత్తం స్వాహా చేసినట్లు ఎంక్వయిరీ లో బయటపడింది.ఈ విషయం బయటకు రాకుండా రహస్యంగా మరింత లోతుగా పోస్టల్‌శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు.అయితే స్వాహ చేసిన సొమ్ము మరింత పెరిగే అవకాశం ఉందని బాధితులు వాపోతున్నారు. పోస్టల్ అధికారుల శుక్రవారం చేపట్టిన విచారణకు పోస్ట్ మాస్టర్ కీర్తి హాజరు కాలేదు.

**వృద్ధులు, మహిళల ఆర్‌డీ, సేవింగ్స్, సుకన్య సమృద్ధి యోజన పథకాల ఖాతాలే లక్ష్యంగా దాదాపు 400 మంది ఖాతాల నుంచి సుమారు 50 లక్షల రూపాయలకు పైగా సొమ్మును స్వాహా చేసినట్లు తెలిసింది.ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం,సున్నంపాడు గ్రామ పోస్ట్ ఆఫీస్ లో చోటుచేసుకుంది.కడుపు కట్టుకొని దాచుకున్న డబ్బును పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగి మాయం చేయడం తో ఖాతాదారులు పోస్ట్ ఆఫీస్ ముందు ఆందోళకు దిగారు.దీనిపై పోస్టల్ శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టారు.పొదుపు, రికరింగ్ డిపాజిట్ (RD), సుకన్య సమృద్ధి యోజన,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, సేవింగ్స్ వంటి దాదాపు 350 నుంచి 400 మంది ఖాతాల్లో నుంచి ఆ అధికారిణి 50 లక్షల రూపాయలకు పైగా డబ్బు విత్ డ్రా చేసినట్లు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు.తాము దాచుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేయాలంటూ బాధితులు వేడుకుంటు న్నారు.**

**వివరాలలోకెళితే...........**

### పదేళ్ల నుంచి పోస్ట్ ఆఫీస్ లో ఎల్ఐసి కడుతున్నాను



సున్నంపాడు గ్రామ పోస్ట్ ఆఫీస్ లో నేను పదేళ్లుగా ఎల్ఐసి కడుతున్నాను. నెలకు 1550 రూపాయలు కడుతు న్నాను. ఇప్పటికీ రూ. 1,50,000లకు పైగా కట్టాను.మధ్యలో ఒక 50,000 రూపాయలు లోన్ ఇచ్చారు. ఖాతా పుస్తకాలు పోస్ట్ మాస్టర్ వద్దే పెట్టుకుంది.మిగిలిన డబ్బులు ఇచ్చేయాలని అడుగుతున్నా.

**-కుప్పాల.కుమారి(సున్నంపాడు)**

### నా మానవరాలి పేరుతో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద వెయ్యి కడుతున్నాను



గత ఆరు సంవత్సరాలుగా నా మనవరాలు షేక్. ఆశ్య పేరుమీద ప్రతి నెల రూ. 10000 లు కడుతున్నాను.ఆ వెయ్యి రూపాయలు నా కుమార్తె ప్రతి నెల పంపిస్తుంది. ఖాతా పుస్తకాలు కూడా పోస్ట్ మాస్టర్ తన వద్ద పెట్టుకుంది అడిగితే ఇవ్వడం లేదు.

**-షేక్. రంజాన్ బి(సున్నంపాడు)**

### రూ. 56 వేలు దాచుకున్నా... అకౌంట్లో రూ.3 లు ఉన్నట్లు చెబుతున్నారు



పోస్ట్ ఆఫీస్ లో నాకు సేవింగ్ అకౌంట్ ఉంది. నా దగ్గర డబ్బులు ఉన్నప్పుడల్లా పోస్ట్ ఆఫీస్ అకౌంటులో వేసుకు ంటున్నాను. ఇప్పటివరకు 56 రూ 56 వేలు వరకు దాచుకున్నాను.విషయం తెలిసి బ్యాలెన్స్ చెక్ చేయించుకుంటే రూ.3 వేలు మాత్రమే ఉన్నాయని చెబుతున్నారు. వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాయనుకున్న సొమ్ములు కాస్త కాజేశారు.నా డబ్బులు నాకు ఇప్పించండి.

**-పగడాల రామాంజమ్మ**

### 6 ఏళ్లుగా సుకన్య సమృద్ధి యోజన పథకం కడుతున్నాను



గత ఆరు సంవత్సరాలుగా సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ప్రతినెలా పోస్ట్ ఆఫీస్ లో 1000 రూపాయలు కడుతున్నాను.ఇప్పటివరకు 90,000 రూపాయలకు పైగా కట్టాను.

**-కె.పద్మావతి(సున్నంపాడు)**

## ఆపదలో ఉన్న కుటుంబానికి రూ:2.50, లక్షల ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

- తమ మనవి విన్న ఒక గంట వ్యవధిలో మెరుగైన వైద్యం కోసం రూ:1లక్ష ఎల్ వో సి మంజూరు
- పేదల వైద్యానికి వరం ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు,జూలై 11 (వార్తాప్రభ) :** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు మండలం తూర్పు దిగవల్లి గ్రామానికి చెందిన బి, నాగరాజు కుటుంబానికి రూ:01,లక్ష, ఎల్, ఓ, సి, పత్రాన్ని అందించిన మంత్రి కొలుసు పార్థసారధి,ఈ గ్రామానికి చెందిన బి, నాగరాజు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో సరైన వైద్యం అందక ఆర్థికంగా బాధ పడుతున్నామని,విజయవాడలో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి చికిత్స కోసం, ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రివర్యులు కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకురాగా, కేవలం 1 గంటలో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,1 లక్ష, రూపాయల ఎల్, వో,సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్,ఓ,సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు

## కూటమి ఏడాది పాలనలో గ్రామాల్లో అభివృద్ధికి పెద్ద పీట

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల**



**పెడన,జూలై 11 (వార్తాప్రభ) :** గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావులు పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభ్యున్నతి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. వడ్లమన్నాడు గ్రామంలో రూ. 33 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాము కొనకల్ల ఏపీఎస్ఆర్టీసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు మరియు, కూటమినేతలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాల కేంద్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నూతన అధ్యక్షుడు పుల్లేటి రాజా ప్రసాద్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. గత ఐదేళ్లుగా గ్రామాలు అభివృద్ధికి మంజూరైన నిధులను కూడా అరాచక ప్రభుత్వం పక్కదారి పట్టించిదని స్థానిక సంస్థలకు విలువలేకుండ చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడంతోపాటుగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ... అభివృద్ధికి దూరమైన కృష్ణా జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కృష్ణాజిల్లాలోని నాయకత్వం అంత ఏకతాటిపైకి వచ్చి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక సమస్యలను పరిష్కరించినట్లు కొనకళ్ల నారాయణరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయిన పుష్పావతి మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి మండల టిడిపి నాయకులు పోలవరపు వెంకటరావు సురగని ప్రసాద్ కొడాలి రామరాజు కాగిత నరేంద్ర నరఘని శ్రీనివాసరావు బొల్లా అందాలు పామర్తి కన్య భాస్కరరావు ఆకుల శివయ్య దేవిశెట్టి రామకృష్ణ ప్రసాద్ పాలేటి ఆంజనేయులు సమ్మెట సాంబయ్య దారా సత్యనారాయణ ఈడే మోహన్ మన్యం నరసింహారావు కంచర్ల ప్రకాష్ మద్దాల జోజిబాబు నిమ్మగడ్డ సత్యసాయి,కంచర్ల సుధాకర్ సురగాని సూరిబాబు అబ్దుల్ సత్తార్ బెజవాడ రాంబాబు చిట్టిబొమ్మ నరసింహారావు సారధి.... వడ్లమన్నాడు నాయకులు పామర్తి సత్తిబాబు పామర్తి సూరిబాబు, మోదుగమూడి కోటేశ్వరరావు, పండే శ్రీను మెండ నాంచారయ్య, పెన్నేరు రమేష్, గరికపాటి రాంబాబు గరికిపాటి వెంకటేశ్వరరావు గరికపాటి నాగేశ్వరరావు లక్ష్మయ్య, పుల్లేటి కిషోర్ కొనతం పెద్దిరాజులు చింతయ్య, రాజబాబు మండల సుబ్బారావు తోట రమేష్ పాల సంఘం ప్రెసిడెంట్ పుల్లేటి రాజా ప్రసాద్ మేనేజర్ తోట సత్యనారాయణ సూపర్వైజర్ పెయ్యటి బసవరాజ్ కుమార్ వేతన కార్యదర్శులు వేముల వీర కొండలరావు టెస్టర్ పవన్ సాయి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాజీ శాసన సభ్యుడు ఎన్, ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ..

- నూజివీడు పట్టణ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన మహిళలు




**నూజివీడు,జూలై 11 (వార్తాప్రభ) :** గత వారం ఉదయం నెల్లూరు జిల్లా కోవూరులో జరిగిన వై, ఎస్, ఆర్, పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ శాసనసభ్యుడు ఎన్, ప్రసన్నకుమార్ రెడ్డి శాసన సభ్యురాలు ప్రశాంతి రెడ్డి పై చేసిన వాక్యాలు దుర్భాశలు ఖండిస్తూ పట్టణ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళలు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన ప్రసన్న కుమార్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా, తెలుగుదేశం పార్టీ మహిళలు డిమాండ్ చేస్తూ మాట్లాడుతూ మహిళల ప్రతిష్ట దిగజారేలా వ్యాఖ్యలు చేస్తూ విషం చిమ్మటమే కాకుండా రాష్ట్ర దేశ విదేశాల్లో పరువు తెసే విదంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. ఇది మహిళల అందరి గౌరవానికి భంగం కలిగే వాక్యాలని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. బహిరంగంగా మాట్లాడకుండా అదుపు చేయాలని. నినాదాలు చేశారు, రాజ్యాంగం ప్రకారం వ్యక్తీకరణ స్వేచ్ఛ అందరి గౌరవానికి ప్రత్యేకించి ఒక శాసన సభ్యురాలు మరియు రాష్ట్ర మహిళలకు సంబంధించిన మర్యాదలకు భంగం కలిగినందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా నియోజకవర్గ తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ గోలు దుర్గాదవి , లక్ష్మీ సాధన, నూజివీడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు, లత , సునీత , నజీమా , శ్రీ, పట్టణ మహిళా నాయకురాలు కే, కృష్ణకుమారి , జనసేన నాయకురాలు ఉమామహేశ్వరి , ఆర్, తేజస్విని , వై,రాధా కుమారి, షేక్ గౌస్య , తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జగదీష్, తెలుగుదేశం పార్టీ సెక్రటరీ పి,నాగరాజు, నాని, పట్టణ మరియు రూరల్ మండలాల తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి బి.సి.నేత "భేరి"కి ఆహ్వానం



**హైదరాబాద్, జూలై 11 (వార్తాప్రభ) :** హైదరాబాద్ రవీంద్రభారతిలో జులై 15వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్ యూ పి పి టి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి పరిగి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వానించడం జరిగింది. ఆహ్వాన పత్రం అందుకున్న బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఇంత చక్కని కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భాష అనేది చాలా గొప్ప నైనది అని భాష అనేది మనలోని భావవ్యక్తీకరణ అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు శానమోని నరసింహులు, రాష్ట్ర అధ్యక్షులు శశి యాదవ్, ప్రధాన కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు. తెలుగు భాష ఉపాధ్యాయుల పాత్ర భాషా పండితుల పదోన్నతి కృతజ్ఞత సభ నిర్వహించడం జరుగుతుందని శానమోని నరసింహులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల నుండి భాషా పండితులు భాషా ఔత్సాహికులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ ఆహ్వాన ప్రక్రియ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహులు, సంయుక్త కార్యదర్శి ఎండి. ఆమెర్ పాషా, మరియు గౌరవాధ్యక్షులు గోపాల్ జి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ అఫ్ఫైర్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం లో ఏం. పి. తెన్నేటి



**న్యూఢిల్లీ,జూలై 11 (వార్తాప్రభ) :** న్యూ ఢిల్లీ, పి హెచ్ ఎ భవనంలో, జూలై 10, 11 తేదీలలో జరిగిన హెూం అఫైర్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో "సైబర్ క్రైమ్ – పర్యవసానాలు, రక్షణ మరియు నివారణ" అనే ప్రధాన అంశంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో భారత రిజర్వ్ బ్యాంక్, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విద్యాశాఖ, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ అంశంపై తన ఆలోచనలు, సూచనలు మరియు పరిష్కార మార్గాలను స్టాండింగ్ కమిటీ సభ్యులలో ఒకరైన లిబాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ప్రస్తావించారు.

# సిటీ ఆఫ్ విక్టరీకి సమష్టిగా కృషి చేద్దాం..

- యోగాంధ్రపై ప్రజా చైతన్యంలో మీడియా కృషి అనిర్వచనీయం
- ఎన్‌టీఆర్ జిల్లా సమగ్రాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకం
- జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి దార్శనిక ప్రణాళిక రూపొందించాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూలై 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన విజయవాడను సిటీ ఆఫ్ విక్టరీగా తీర్చిదిద్దేందుకు, ఎన్‌టీఆర్ జిల్లా సమగ్రాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని, యోగాంధ్ర వంటి వివిధ అంశాలపై ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియా చేస్తున్న కృషి అనిర్వచనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీ శుభలగ్నం వేదికలో జరిగిన మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్ర.. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన యోగాంధ్ర విజయవంతానికి మీడియా విశేష కృషిచేసిందని.. వైబ్రెంట్ విజయవాడతో పాటు జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించేందుకు ఇదేవిధమైన చేయూత నందించాలని పేర్కొన్నారు. మీడియా వార్తలు, కథనాలతో ప్రజల్లో యోగా ఔన్నత్యంపై మంచి అవగాహన ఏర్పడిందని, యోగాంధ్ర కార్యక్రమ రూపకల్పన ఉద్దేశాలు, లక్ష్యాలు ప్రజలకు చేరువచేసేందుకు దోహదం చేశాయన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టిపెడుతున్నామని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి దార్శనిక ప్రణాళికలు రూపొందించామని వివరించారు. మూలపాడు బటర్‌ఫ్లై పార్క్–జీవవైవిధ్య పార్కు, బుద్ధిస్ట్ సర్క్యూట్, కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తదితరాలకు కృషిచేస్తున్నట్లు వివరించారు. ఫ్లోటింగ్ యోగా, త్రికోణ ఆసనాల్లో ప్రపంచ రికార్డులు సాధించిన టీమ్ ఎన్‌టీఆర్ సారథి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశను జర్నలిస్టులు సత్కరించారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో ఎస్.మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188